# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 9

శనివారం, జూలై 15, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## చంద్రయాన్-3 దిగ్విజయం

ముచ్చటగా మూడోసారి విజయవంతం

ఇస్రో కీర్తికిరీటంలో మరో కలికితురాయి

ఆగస్టు 23న చంద్రుడిపై దిగనున్న ల్యాండర్, రోవర్

ఆ తర్వాత చంద్రుడిపై కీలక పరిశోధనలు


ఫలించిన శాస్త్రవేత్తల కృషి, దేశమంతా సంబరాలు

రాష్ట్రపతి, ప్రధాని తదితరుల ప్రశంసలు

యావత్ దేశం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన తరుణం రానే వచ్చింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ పదేళ్ల కల నెరవేరింది. చంద్రయాన్-1, 2 ప్రయోగాలు నిరాశ పరిచినా శాస్త్రవేత్తల నిరంతర కష్టం ఎట్టకేలకు ఫలించింది. ముచ్చటగా మూడోసారి చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైంది.



# అధికార, విపక్ష పార్టీలు.. పోటాపోటీ భేటీలు




ఈ నెల 18న ఎన్‌డీఏ కూటమి సమావేశం

17, 18 తేదీల్లో విపక్ష పార్టీల రెండో భేటీ

ప్రత్యర్థులపై పైచేయి సాధించేందుకు కసరత్తు

పాత మిత్రులను కలుపుకుంటున్న బీజేపీ

విపక్ష పార్టీలను ఐక్యం చేస్తున్న కాంగ్రెస్

*దేశ రాజకీయాల్లో ఈ నెల 18వ తేదీ రెండు ప్రధాన ఘట్టాలకు సాక్ష్యంగా నిలవనుంది. రానున్న ఎన్నికల్లో అధికార పక్షాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు విపక్ష పార్టీల కూటమి.. అదే విధంగా కేంద్రంలో హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా అధికార బీజేపీ పార్టీలు పావులు కదుపుతున్నాయి. దీనిలో భాగంగా ఇప్పటి నుంచే వ్యూహ ప్రతివ్యూహాలు, భవిష్యత్తు కార్యాచరణకు రంగ సిద్ధం చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఈ రెండు కూటమిలు ఈ నెల 18నే వేర్వేరు ప్రాంతాల్లో భేటీ అవుతుండడం ఆసక్తి కరంగా మారింది. - హైదరాబాద్, (వాయిస్ టుడే)*

**విపక్ష కూటమి రెండో భేటీ:** అధికార బీజేపీకి వ్యతిరేకంగా.. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలన్నీ కూటమిగా ఏర్పడి గత నెల 23న పాట్నా వేదికగా తొలి సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమావేశంలో బీజేపీని నిలువరించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రాథమిక ప్రణాళికలు రూపొందించిన - 2లో

# రూ.100 కోట్లు ఇస్తామంటున్నారు

కేటీఆర్, కవితలపై స్టేట్‌మెంట్లు ఉపసంహరించుకోమంటున్నారు

లేకపోతే క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వారి అనుచరులు బెదిరిస్తున్నారు

గవర్నర్‌కు సుకేశ్ చంద్రశేఖర్ లేఖ



**న్యూఢిల్లీ, (వాయిస్ టుడే):** తెలంగాణ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలపై ఈడీకి ఇచ్చిన స్టేట్‌మెంట్లు ఉపసంహరించు కుంటే భారీ స్థాయిలో నగదు, భూమితో పాటు ఎన్నికల్లో టికెట్ సైతం ఇస్తామంటున్నారని మనీలాండరింగ్ కేసులో మండోలి జైలులో ఉన్న సుకేశ్ చంద్రశేఖర్ ఆరోపించాడు. తన వద్ద ఉన్న వాట్సాప్ చాట్ కాపీలు, స్క్రీన్ షాట్లు, ఫేస్‌టైమ్ కాల్ కాపీలతో పాటు ఆప్ నేతల కాల్ రికార్డింగులు ఇవ్వాలని కేటీఆర్, కవిత అనుచరులు గత రెండు రోజులుగా తన కుటుంబ సభ్యులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని పేర్కొన్నాడు. వారు చెప్పినట్లు చేస్తే శంషాబాద్ - మిగతా 2వ

# క్షమాపణ చెప్పకుంటే క్రిమినల్ కేసులు

సుకేశ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసు.. పథకం ప్రకారం నకిలీ ఆధారాలు

ప్రచార యావతో తప్పుడు ఆరోపణలు.. సంచలనాలు, మీడియా దృష్టిని ఆకర్షించేందుకే ఇలాంటి ప్రయత్నాలన్న మంత్రి



**హైదరాబాద్:** మనీలాండరింగ్ కేసులో మండోలి జైలులో ఉన్న సుకేశ్ చంద్రశేఖర్ తనపై చేసిన ఆరోపణలు ఉపసంహరించుకుని రాతపూర్వకంగా బేషరతు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్ట ప్రకారం సివిల్, క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని - 2లో

## చంద్రబాబు ఏజెంట్ రేవంత్‌రెడ్డి

స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ:** రేవంత్‌రెడ్డి.. చంద్రబాబు ఏజెంటని, చంద్రబాబు డైరెక్షన్‌లో ఆయన నడుస్తున్నారని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. రైతులకు 3 గంటల కరెంటు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి స్పష్టంగా చెప్పారని, అయినా కాంగ్రెస్ నాయకులు ఆయనను ఎందుకు సమర్థిస్తున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ మీటింగ్‌లోనూ రేవంత్ మెడలో కాంగ్రెస్ కండువా వేసుకోలేదని, ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీని బొందపెడతాడని ఎద్దేవా చేశారు. రైతులను భయపెట్టి - 2లో

# 'విద్యుత్'పై రెఫరెండానికి రెడీ

కాంగ్రెస్ పార్టీకి మంత్రి హరీశ్‌రావు సవాల్

కాంగ్రెస్‌ది మూడు గంటలు..

మాది మూడు పంటల విధానం

ఉచిత విద్యుత్ విధానాన్ని జీర్ణించుకోలేకే విపక్షాల విమర్శలు

బషీర్‌బాగ్ కాల్పులకు కేసీఆర్ కారణమనడం హాస్యాస్పదం



**హైదరాబాద్:** గతంలో పదేళ్ల కాంగ్రెస్ హయాం, ప్రస్తుత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అందించిన విద్యుత్‌పై రెఫరెండానికి వెళదాం అని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ పార్టీకి సవాలు విసిరారు. వెలుగు, జిలుగుల బీఆర్ఎస్, కటిక చీకటి కాంగ్రెస్ విధానాలపై ప్రజల వద్దకు వెళ్లి అన్ని విషయాలు విడమరచి చెప్తామన్నారు. రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వంరెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలు అని ప్రకటించిన కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు ఆ మాటను సరిదిద్దుకోలేక కుడితిలో పడిన ఎలుకలా కొట్టుకుంటూ ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. 'మూడు గంటలు కరెంటు అని కాంగ్రెస్, మతం పేరిట మంటలు.. అని బీజేపీ చెపుతోంది. కానీ సీఎం కేసీఆర్ మాత్రం మూడు పంటలు అనే విధానంతో ముందుకు వెళ్తున్నారు. దేశంలో రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం తాము అధికారంలోకి వస్తే బోరు బావుల వద్ద మీటర్లు పెడతామని అంటోంది. రాష్ట్రంలో 90 శాతంగా ఉన్న చిన్న, సన్నకారు రైతులకు మూడు గంటల ఉచిత విద్యుత్ చాలు అని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ పాత విధానం తెస్తామని చెపుతోంది'అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చంద్రబాబునే ఇంటికి పంపించారు..**

'దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా 24 గంటల విద్యుత్ ఇవ్వడం లేదు. తెలంగాణలో ఉచిత విద్యుత్ విధానం సమర్థంగా అమలవుతుండటాన్ని విపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయి'అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. 'కాంగ్రెస్ పాలనలో పరిశ్రమలకు పవర్ కట్‌లు, పంటలకు క్రాప్ హాలిడేలు - 2లో

## ప్రజల దృష్టిని మళ్లించేందుకే యూసీసీ

ఏఐఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్:** పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, చైనా చొరబాటు లాంటి వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు ప్రతిపాదన తెచ్చారని హైదరాబాద్ ఎంపీ, ఆల్ ఇండియా మజ్లిస్-ఏ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. శుక్రవారం మజ్లిస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన దారుస్సలాంలో ఆయన మీడియాతో మాట్లాడారు. యూసీసీ అమలు గురించి తెలంగాణలోని ఆదిలాబాద్‌కు వచ్చి గోండు సామాజిక వర్గానికి చెప్పాలని ప్రధాని మోదీకి సవాల్ - మిగతా 2వ పేజీలో

## ప్రభుత్వ ఉద్యోగులకు పోడు పట్టాలు ఇవ్వడం ఏంటి?


వైఎస్సార్ తెలంగాణ పార్టీ చీఫ్ షర్మిల



హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగులకు పోడు పట్టాలు ఇవ్వడమేంటని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. పదేళ్లుగా దొర అమలు చేసిన ప్రతి పథకం తీరిదేనని ట్విట్టర్ - 2లో

## రాజకీయ సన్యాసమైనా తీసుకుంటా.. కానీ బీఆర్ఎస్‌లో చేరను

ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టీకరణ



**అబిడ్స్/హైదరాబాద్:** రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి టి.హరీశ్‌రావును ఆయన నివాసంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కలవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. రాజాసింగ్ బీఆర్ఎస్‌లో - 2లో

## ఫోన్ చేసి బెదిరింపులు.. దూషణలు

పోలీసులకు బీఆర్ఎస్ నగర ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్ ఫిర్యాదు



**హిమాయత్‌నగర్ (హైదరాబాద్):** తనకు కొద్దిరోజులుగా కొందరు ఫోన్ చేస్తూ బెదిరిస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్ ఆరోపించారు. తనతో పాటు తన కుటుంబ సభ్యుల్ని సైతం ఫోన్‌లో దుర్భాషలాడు తున్నారని తెలిపారు. వారంతా టీపీసీసీ అధ్యక్షుడు రేవంతరెడ్డి అనుచరులని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం హైదరాబాద్ సైబర్ క్రైం డీసీపీ స్నేహమెహ్రాకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు ఇచ్చే 24గంటల విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన - 2లో

# టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పొంగులేటి

చైర్మన్‌గా మధుయాష్కీ గౌడ్, కన్వీనర్‌గా సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని

37 మంది సభ్యులుగా కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటు

నియమించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, (వాయిస్ టుడే):** టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నియమించారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభలో పొంగులేటికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీ కండువా కప్పిన విషయం తెలిసిందే. కాగా టీపీసీసీ ప్రచార కమిటీకి గతంలో చైర్మన్‌గా ఉన్న మధు యాష్కీ గౌడ్, కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీలను అదే పదవుల్లో కొనసాగించారు. ఇక ప్రచార కమిటీలో 37 మందిని కార్యనిర్వాహక సభ్యులుగా నియమించారు.

**కార్యనిర్వాహక సభ్యులు వీరే..** టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్, ఎం.ప్రవీణ్ రెడ్డి, కత్తి కార్తీక గౌడ్, మహ్మద్ జావేద్ అక్రమ్, నరేంద్ర ముదిరాజ్, జూలూరు ధనలక్ష్మి గౌడ్, దయాకర్ గౌడ్, వరంగల్ రవి, నాగన్న, అముగోతు వెంకటేశ్, రాములు యాదవ్, దాస్‌గౌడ్, కెప్టెన్ కరుణాకర్ రెడ్డి, గడుగు రోహిత్, బండ శంకర్, కోలా వెంకటేశ్, దినేశ్ సాగర్ ముదిరాజ్, గోపాల్‌రెడ్డి, దండెం రాంరెడ్డి, శ్రీకొండ మల్లేష్, కోట శ్రీనివాస్, గిరి కొండల్, సంగీతం శ్రీనివాస్, చారులత రాథోడ్, రేణుక, గిరి నాగభూషణం, భీం భరత్, కె.శివ కుమార్, సాయిని రవి, - 2లో

# సెల్ఫీ విత్ 'జలయజ్ఞం'


ప్రాజెక్టుల సందర్శనకు భట్టి శ్రీకారం.. మరో యాత్రకు సిద్ధమవుతున్న సీఎల్పీ నేత

ఈ నెల 25 తర్వాత కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం

గత 60 ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పడమే ప్రధాన ఎజెండా

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక వచ్చిన కొత్త ఆయకట్టును నిగ్గు తేల్చే ప్రయత్నం

ఇందిరాసాగర్ నుంచి ప్రారంభం.. గోదావరి ప్రాజెక్టుల అనంతరం కృష్ణా ప్రాజెక్టుల వద్దకు



**హైదరాబాద్:** రాష్ట్రంలోని 17 జిల్లాలు, 36 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 750 గ్రామాల్లో 109 రోజుల పాటు 1,360 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన కాంగ్రెస్ శాసనసభాపక్షం (సీఎల్పీ) నేత మల్లు భట్టి విక్రమార్క త్వరలోనే మరో రాష్ట్ర వ్యాప్త యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందన్న బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నలకు సమాధానమిచ్చే విధంగా 'సెల్ఫీ విత్ జలయజ్ఞం' పేరుతో ఆయన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను సందర్శించే కార్యక్రమం చేపడతారని గాంధీభవన్ వర్గాల సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఇందిరాసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల మీదుగా కృష్ణా నది మీద ఉన్న ప్రాజెక్టుల వరకు దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. ఈనెల 25 తర్వాత భట్టి ఈ యాత్రకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది.

**క్షేత్రస్థాయిలో వాస్తవాల కోసమే..:** ఈ ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ - 2లో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 15 జూలై, 2023

# రూ.100 కోట్లు ఇస్తామంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

విమానాశ్రయం దగ్గరలో భూమి, రూ.100 కోట్లు నగదు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఇస్తామంటున్నారని, లేదంటే అత్యంత క్లిష్టమైన పరిస్థితి ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ బెదిరిస్తున్నారని ఆరోపించాడు. ఇవన్నీ కేటీఆర్, కవితలకు అత్యంత సన్నిహితుడు, లగ్జరీ దుకాణదారుడు/స్టైలిస్ట్ ఒకరు తన కుటుంబ సభ్యులకు చెప్పారని వివరించాడు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్‌కు సుకేశ్ జైలు నుంచి లేఖ రాశాడు. అదే లేఖను తన న్యాయవాది ద్వా రా మీడియాకు విడుదల చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి.

**సీబీఐ సంయుక్త దర్యాప్తు జరపాలి:** 'ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, ఆయన సహచరులపై నా ఫిర్యాదుల మేరకు దర్యాప్తు సాగుతోంది. దీంతో కేజ్రీవాల్, ఆయన సహచరులు నన్ను నిరంతరం బెదిరిస్తూనే ఉన్నారు. తాజాగా రెండు రోజులు నుంచి కేటీఆర్, కవిత అనుచరులు నా కుటుంబ సభ్యుల్ని బెదిరిస్తున్నారు. ఈ వివరాలు కూడా ఈడీకి అందజేస్తా. దీనిపై సీబీఐ కూడా సంయుక్త దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది..' అని సుకేశ్ లేఖలో పేర్కొన్నాడు.

**250 జీబీ కన్నా ఎక్కువ డేటా ఉంది:** 'కేటీఆర్, కవితల కాల్ రికార్డింగులకు సంబంధించిన 250 జీబీ కన్నా ఎక్కువ డేటా నా వద్ద ఉంది. వారిద్దరూ నాతో జరిపిన లావాదేవీలపై విచారణ జరిపితే కేటీఆర్, కవిత ఎంత అవినీతిపరులో తేట తెల్లం అవుతుంది. తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ నేతల అవినీతి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..' అని పేర్కొన్నాడు. తన అభ్యర్థనను సీబీఐకి ఫిర్యాదుగా రిఫర్ చేయాలని గవర్నర్‌ను సుకేశ్ కోరాడు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పోడు పట్టాలు ఇవ్వడం ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

వేదికగా ఆమె మండిపడ్డారు. పేదలకు దక్కాల్సిన పథకాలన్నీ బీఆర్ఎస్ దొంగల పాలవుతున్నాయని విమర్శించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నుంచి, దళితబంధు వరకు అన్నీ అక్రమాలేనన్నారు. 9 ఏళ్లుగా ఊరించి.. ఊరించి ఇస్తున్న పోడుపట్టాలను సైతం కేసీఆర్ అండ్‌కో వదిలిపెట్టడం లేదన్నారు. గిరిజనులకు దక్కాల్సిన భూముల విషయంలో అక్రమాలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. గిరిజనులకు బదులు గిరిజనేతరులకు ఎలా పట్టాలు ఇచ్చారని ప్రశ్నించారు ఈ విషయంలో వెంటనే ఒక విచారణ కమిటీ వేసి పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని షర్మిల డిమాండ్ చేశారు.

## రాజకీయ సన్యాసమైనా తీసుకుంటా..

# కానీ బీఆర్ఎస్‌లో చేరను

(మొదటి పేజీ తరువాయి)

చేరుతున్నట్లు సోషల్ మీడియాలో శుక్రవారం ప్రచారం అయ్యింది. దీనిని ఆయన సోషల్ మీడియా, మీడియా సమావేశాల్లో వేర్వేరుగా ఖండించారు. పార్టీ తనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయకపోతే రాజకీయ సన్యాసం అయినా తీసుకుంటా గానీ.. బీఆర్ఎస్‌లో చేరబోనని స్పష్టం చేశారు. తన ప్రాణం ఉన్నంత వరకు బీజేపీలోనే ఉంటానన్నారు. తన నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల కోసమే హరీశ్‌రావును కలిశానని, ధూల్‌పేట ప్రభుత్వాసుపత్రిని ఆధునీకరించి, మోడల్ ఆస్పత్రి చేయాలని మంత్రిని కోరానని వెల్లడించారు. మంత్రి పిలిస్తేనే వారి ఇంటికి వెళ్లి సమస్యలను వివరించానన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పిన రాజాసింగ్, హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల దృష్టిని మళ్లించేందుకే యూసీసీ

(మొదటి పేజీ తరువాయి)

విసిరారు. గతంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీ ఈ అంశాన్ని లేవనెత్తిందని, వచ్చే 2024 ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందడమే దాని లక్ష్యమని ఒవైసీ ధ్వజ మెత్తా రు. కామన్ లా కోడ్‌పై సూచనల కోసం అప్పీల్ చేసిన లా కమిషన్‌కు యూసీ సీపై తమ పార్టీ స్పందనను పంపామని వివరించారు. ఇటీవల, భోపాల్‌లో ప్రధాని మోదీ యూసీసీపై ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్నారని వాఖ్యానించారని, 'ఒక ఇంట్లో ఒక సభ్యునికి ఒక చట్టం, మరొకరికి మరొక చట్టం ఉంటే ఆ ఇంటిని నడపగలమా? అని ప్రశ్నించారు. యూనిఫాం సివిల్ కోడ్‌పై కేరళ గవర్నర్ చేసిన వ్యాఖ్యలపై ఒవైసీ మండిపడ్డారు.

**సీఎం జగన్‌ను కలుస్తా:** ఏపీ సీఎం జగన్ తనకు మిత్రుడని, త్వరలో ఆయనను యూసీ సీ అంశంపై కలుస్తామని అ సదుద్దీన్ ఓవైసీ వెల్లడించారు. ఇప్పటికే ఆయన తనను లం చ్‌కు ఆహ్వానించారని పేర్కొన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్‌తో సమావేశమై యూసీసీకి వ్యతిరేకంగా మద్దతు కోరగా, ఆయ న సానుకూలంగా స్పందించడంతో పాటు భావస్వారూప్య పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు.

# చంద్రబాబు ఏజెంట్ రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

భూ కబ్జాలు చేసిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అయితే.. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్ అని వ్యాఖ్యా నించారు. కరెంట్ చార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ నాటి సీఎం చంద్రబాబుకు కేసీఆర్ ఉత్తరం రాశారన్నారు. బషీర్‌బాగ్ కాల్పులకు ఆద్యుడు చంద్రబాబేనని పోచారం పేర్కొన్నారు.

# ఫోన్ చేసి బెదిరింపులు.. దూషణలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలపై స్పందించానన్నారు. ఈ స్పందనపై రేవంత్‌రెడ్డి అనుచరులు, అభిమానులు అర్థరాత్రి వేళ తనకు ఫోన్ చేసి అసభ్యంగా దూషిస్తున్నారని.. కుటుంబ సభ్యుల్ని కూడా దుర్భాషలాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ తండ్రి వయసున్న కేసీఆర్‌ను పట్టుకొని చార్లెస్ శోభరాజ్ అనవచ్చా?.. ఇష్టమొచ్చినట్లు సీఎంను దూషిస్తుంటే ఏమీ అనొద్దా..? అని ప్రశ్నించారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ మరో నయీమ్‌లా మారారని శ్రవణ్ విమర్శించారు.

# టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

రఘువీర్ గౌడ్, డా.కె.విజయ్‌కుమార్, జి. లోకేశ్ యాదవ్, ఏఎం ఖాన్, జంగారెడ్డి, డా. వడ్డేపల్లి రవి, తాటికొండ శ్రీనివాస్, డా. మోతీ లాల్‌ను కార్యనిర్వాహక సభ్యులుగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవకాశం కల్పించారు.

**ప్రత్యేక ఆహ్వానితులుగా...** వీరితో పాటు పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత, కౌన్సిల్ నేత, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ప్రచార కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రాష్ట్రానికి 17 మంది ఏఐసీసీ లోక్‌సభ పరిశీలకులు

**న్యూఢిల్లీ:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీని సిద్ధం చేసేందుకు రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు కాంగ్రెస్ అధిష్టానం ఏఐసీసీ పరిశీలకులను నియ మించింది. ప్రకాశ్ రాథోడ్ (ఆదిలాబాద్), శ్రీని వాస్ మానే (భువనగిరి), ఆలం ప్రభు పాటిల్ (చేవెళ్ల), ప్రసాద్ అబ్బయ్య (హైదరాబాద్), క్రిస్టోఫర్ తిలక్ (కరీంనగర్), ఆరిఫ్ నజీం ఖాన్ (ఖమ్మం), పీటీ పరమేశ్వర్ నాయక్ (మహబూ బాబాద్), మోహన్ కుమార్ మంగళం (మహ బూబ్‌నగర్), రిజ్వాన్ అర్షద్ (మల్కాజ్‌గిరి), బస్వరాజ్ మాధవ్‌రావ్ పాటిల్ (మెదక్), పీవీ మోహన్ (నాగర్‌కర్నూల్), అజయ్ ధరమ్‌సింగ్ (నల్లగొండ), సీడీ మెయప్పన్ (నారాయణ్ ఖే డ్), బీఎం నాగరాజ్ (నిజామాబాద్), విజయ్ నామ్‌దేవ్‌రావ్ వడేట్టివార్ (పెద్దపల్లి), మనోహర న్ (సికింద్రాబాద్), రవీంద్ర ఉత్తమ్‌రావ్ దల్వి (వరంగల్) పరిశీలకులుగా వ్యవహరిస్తారని ఏఐ సీసీ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు.

## అధికార, విపక్ష పార్టీలు..

# పోటాపోటీ భేటీలు

(మొదటి పేజీ తరువాయి)

కూటమి పార్టీలు.. ఈ నెల 18న బెంగళూరు వేదికగా రెండో విడత భేటీ నిర్వహిస్తున్నాయి. ఈ భేటీకి స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ అధ్యక్షత వహిస్తుండడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికి దారి తీస్తోంది.

**పెరుగుతున్న బలం:** విపక్ష పార్టీల కూటమికి క్రమేణా బలం పెరుగుతున్నట్లు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. తొలి భేటీలో 18 పార్టీలు పాల్గొంటే.. రెండో భేటీకి మరో ఎనిమిది పార్టీలు జత కలుస్తుండడం గమనార్హం. ఈ పార్టీలలో ఎన్‌డీఏ పాత స్నేహితులు కేడీఎంకే, ఎండీఎంకే పార్టీలు ఉండడం మరో ఆసక్తికర పరిణామంగా మారింది. వీటితో పాటు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, కేరళ కాంగ్రెస్‌కు చెందిన మణి, జోసెఫ్ వర్గాలు సహా మరో ఆరు పార్టీలు హాజరుకానున్నాయి.

**అధికార పక్షానికి చెక్ పెట్టేలా:** మరో మూడు రోజుల్లో జరగున్న విపక్ష పార్టీల భేటీలో అధికార పార్టీకి చెక్ పెట్టేలా నిర్దిష్ట వ్యూహాలు ఖరారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. వాటిని మేనిఫెస్టోగా రూపొందించి.. లోక్‌సభ ఎన్నికలతో పాటు.. ఈ ఏడాది చివరలో జరగనున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో సైతం ప్రచారం చేసి బీజేపీ పాలనకు చరమగీతం పాడాలనే సంకల్పంతో విపక్ష పార్టీలు అడుగులు వేస్తున్నాయి. తొలి భేటీలో ఏకతాటిపైకి వచ్చిన పార్టీలు.. రెండో భేటీలో స్పష్టమైన అవగాహనతో విధానాలు రూపొందించి.. ఎన్నికల క్షేత్రంలో అడుగు పెడతారని.. విపక్ష కూటమికి సంబంధించి ఇది చివరి భేటీ అవుతుందని.. తర్వాత అందరూ కలిసి ఎన్నికల రణక్షేత్రంలో పాల్గొంటారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు సమయం సమీపిస్తుండడం.. ఈ కూటమిపై ప్రజల్లో విశ్వాసం, నమ్మకం కలిగించాలంటే భేటీల ఎపిసోడ్స్‌ను వీలైనంత త్వరగా ముగించాల్సిన ఆవశ్యకత ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**ఎన్‌డీఏ.. పాత స్నేహితులకు బీజేపీ పిలుపు:** ఒకవైపు విపక్షాలు.. కూటమిగా వస్తున్న తరుణంలో.. అధికార బీజేపీ పార్టీ కూడా ఎన్‌డీఏ కూటమి పార్టీలతో సమావేశానికి సిద్ధమైంది. ఈ నెల 18న ఢిల్లీ వేదికగా ఈ భేటి జరగనుంది. ఎన్‌డీఏ కూటమిలో ఉన్న పార్టీలతోపాటు.. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో తమకు అనుకూలంగా ఉన్న పార్టీలకు కూడా ఈ భేటీకి ఆహ్వానం బీజేపీ ఆహ్వానం పంపింది. ముఖ్యంగా అసెంబ్లీ ఎ్నికలు జరగనున్న రాష్ట్రాలను టార్గెట్ చేసుకుని తమ అనుకూల పార్టీలకు ఆహ్వానం పలికింది. ఈ క్రమంలో ఏపీ నుంచి జనసేన పార్టీకి ఆహ్వానం అందినట్లు సమాచారం. అంతేకాకుండా.. గతంలో తమ కూటమిలో ఉండి.. ఇప్పుడు బయటకు వెళ్లిన పాత మిత్రులను మచ్చిక చేసుకునే పనిలో పడింది.

**గెలుపు అవకాశాలపై అపనమ్మకం:** ఇక.. బీజేపీ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎన్‌డీఏ కూటమి భేటీ విషయంలో ప్రధానంగా వినిపిస్తున్న అభిప్రాయం బీజేపీకి రానున్న ఎన్నికల్లో గెలుపు అవకాశాలు తగ్గుతాయనే ఆందోళన నెలకొనడం. జాతీయ స్థాయిలో నెలకొన్న పరిస్థితులు, క్షేత్ర స్థాయిలో ప్రజల నుంచి కనిపిస్తున్న స్పందనను పరిగణనలోకి తీసుకుంటే బీజేపీ అంటే వ్యతిరేకత కనిపిస్తోంది. దీన్ని గుర్తించిన బీజేపీ.. ప్రాంతాలు, రాష్ట్రాల వారీగా లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు.. ఆయా ప్రాంతీయ పార్టీలను మచ్చిక చేసుకుంటోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ఆయా పార్టీల మద్దతుతో మళ్లీ అధికారం చేపట్టాలనే లక్ష్యం బీజేపీ అధిష్టానంలో కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

**హ్యాట్రిక్ విజయం సాధ్యమేనా:** వాస్తవానికి గత ఎన్నికల్లో బీజేపీ ఏకపక్షంగా 303 స్థానాల్లో నెగ్గి రెండోసారి అధికారం చేపట్టింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమిలోని పార్టీలను కూడా కలిపితే ఆ సంఖ్య 353గా ఉంది. ఇంత భారీ మెజారిటీతో ఉన్న బీజేపీకి గత రెండేళ్లుగా పరిస్థితులు తారుమారు అవుతున్నాయి. పలు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పుంజుకోవడం, తమ పార్టీ అధికారం కోల్పోవడం జరిగింది. అయితే ఆయా పార్టీల మధ్య చీలకలు తెచ్చి రాష్ట్రాల్లో అధికార పీఠం చేజిక్కించుకుంది. దీంతో సంఖ్య కోణంలో ఎక్కువ రాష్ట్రాల్లో బీజేపీ పాలనే ఉన్నప్పటికీ.. వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్నమనేది నిస్సందేహం. అంతేకాకుండా.. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, నిత్యావసరాల ధరల్లో పెరుగుదల, జీఎస్టీ వంటి అంశాలు బీజేపీ పట్ల తీవ్ర వ్యతిరేకతకు కారణమవుతున్నాయి. వీటన్నిటినీ పరిశీలిస్తే బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించడానికి కత్తి మీద సాము చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ముందస్తుగానే.. విజయాన్ని నల్లేరు పై నడక చేసుకునేందుకు పాత మిత్రులను కలుపుకుంటోందని.. అందులో భాగంగానే ఎన్‌డీఏ కూటమి పార్టీల సమావేశం అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**అన్నిటా ఫలించని 'నమో' మంత్రం:**

జాతీయ, ప్రాంతీయ స్థాయిలో అధికార బీజేపీ తన విజయానికి వాడుకుంటున్న ఏకైక నినాదం 'నమో' మోదీ. మోదీ.. ఇమేజ్‌తోనే గెలుస్తామనే ధీమాతో ఈ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారు. అయితే మారుతున్న సమీకరణాలతో ఒక్క మోదీ ఇమేజ్ మాత్రమే గెలుపునకు సరిపోదని.. పార్టీకి కూడా ఇమేజ్ ఉంటేనే సాధ్యమని అంటున్నారు. దీంతో.. బీజేపీ అగ్రనేతలు ఎన్‌డీఏ కూటమి దిశగా అడుగులు వేస్తున్నారని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**స్పష్టమైన వ్యూహంతో.. విపక్ష విజయం దిశగా:**

ఇదిలా ఉండగా.. విపక్ష పార్టీ కూటమిలోని పార్టీలు ప్రజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన వంటి విషయాల్లో స్పష్టమైన హామీలతో ప్రజల ముందుకెళితే గెలుపు అవకాశాలు పెరుగుతాయని విశ్లేషకులు అంటు న్నారు. ఒకసారి కూటమిగా ఏర్పడిన తర్వాత విభేదాలు తలెత్తకుండా సమన్వయం చేసుకోవాలని.. లేదంటే కూటమి చీలి.. ప్రత్యర్థులకు ఆయుధం ఇచ్చినట్లు అవుతుందని కూడా అంటున్నారు.

**ఏది ఏమైనప్పటికీ.. గత కొంతకాలంగా ఊపు మీదున్న కాంగ్రెస్, మరోవైపు కొంత వ్యతిరేకత కూడగట్టుకుం టున్న బీజేపీల నేతృత్వంలో జరుగనున్న భేటీలు, వాటిలో తీసుకునే నిర్ణయాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.**

# అట్టహాసంగా తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం [టిఎస్ పి]

## బిసి ముఖ్యమంత్రే నినాదం..

**రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఉచిత**

**విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి కల్పిస్తాం...**

**రాజ్యాధికారంలో మహిళలను భాగస్వాములను చేస్తాం..**

**శివశంకర్ ఆశయాలను కొనసాగిస్తాం..**

**టి ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు పుంజాల వినయ్ కుమార్ వెల్లడి..**





**హైదరాబాద్, జూలై, 14 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మరో రాజకీయ పార్టీ అవతరించింది. సికింద్రాబాద్ సిఖ్ విలేజ్ లోని శ్రీ రాజ రాజేశ్వరి గార్డెన్ లో మాజీ కేంద్ర మంత్రివర్యులు దివంగత పుంజాల శివశంకర్ తనయుడు డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ శుక్రవారం తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డా.పి.వినయ్ కుమార్ మాట్లాడుతూ, బిసిని ముఖ్యమంత్రిని చేయటమే పార్టీ ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి కల్పించటం రాజ్యాధికారంలో మహిళలను భాగస్వాములను చేయడం, రైతుల సంక్షేమాన్ని సాకారం చేయడమే లక్ష్యంగా తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని డా.పి.వినయ్ కుమార్ వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రానికి అతి త్వరలో జరగనున్న ఎన్నికలలో బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయటమే తెలంగాణ సమాజ కాంగ్రెస్ ఏకైక లక్ష్యమని పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు డా.పుంజాల వినయ్ కుమార్ స్పష్టం చేశారు. చట్ట సభలలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలకు ఎక్కువ సీట్లను గెలుపొందే లక్ష్యంతోనే తెలంగాణ సమాజ కాంగ్రెస్ ను స్థాపించినట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి బడుగు బలహీన వర్గాల అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయడమే తెలంగాణ సమాజ కాంగ్రెస్ ఏకైక లక్ష్యమని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి డి.నరహరి అధ్యక్షత వహించారు. వినయ్ కుమార్ మాట్లాడుతూ, ఆత్మ బలిదానం చేసుకున్న తొలి, మలి దశ ఉద్యమకారుల సంక్షేమ కోసం తెలంగాణ సమాజ కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. ఉద్యమకారులను ప్రభుత్వం పక్కన పెట్టిందని, దళితులను ముఖ్యమంత్రిని చేస్తానని కేసిఆర్ మాట తప్పిండని, రైతుల భూములు గుంజుకొని, హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తున్నారని ఆయన ద్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సి,ఎస్టి,బిసి మైనారిటీలను కాపాడుకునే బాధ్యతను తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. జిల్లాలను అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు కల్పించి అందరికి మెరుగైన వైద్యం అందిస్తామని, రైతులు అప్పుల బారిన పడకుండా ప్రభుత్వమే అన్ని రకాలుగా ఆదుకుంటుందని వినయ్ కుమార్ హామీ ఇచ్చారు. రాజ్యాధికారంలో మహిళలను భాగస్వాములను చేయడమే తెలంగాణ సమాజ కాంగ్రెస్ లక్ష్యమని పుంజాల వినయ్ కుమార్ అన్నారు. అంతకు ముందు బిసిని ముఖ్యమంత్రి చేయాలని, తదితర తీర్మానాలను చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థి సంఘం నాయకుడు గౌతం, డా లక్ పతి భూక్యా నాయక్, నరహరి తదితరులు తీర్మాణాన్ని ప్రవేశ పెట్టారు. ఇంకా ఈ కార్యక్రమంలో డి.నరహరి,జి.గంగాధర్, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి,ఎ.నవీన్ కుమార్, ఎం.వేణు, ఓరుగంటి వెంకటేశ్వర్లు,కె.గౌతమ్, అనికేత్, రామారావు మెట్టు, రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా ఆవిర్భావ సభకు తెలంగాణ నలుమూలల నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలి రావటం విశేషం.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకర్షించాయి.

# 'విద్యుత్'పై రెఫరెండానికి రెడీ

(మొదటి పేజీ తరువాయి)

నిత్యకృత్యంగా ఉండేవి. ఉమ్మడి రాష్ట్రంలో మోటారు పెట్టేందుకు వెళ్లిన రైతులను నక్సలైట్లు అనుకుని కాల్చి చంపిన చరిత్ర ఉంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత కరెంటు సమస్యపై ఎన్నడూ చర్చ జరగకపోవటమే మేం సాధించిన ఘనతకు నిదర్శనం. తెలంగాణలో 30 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉండగా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత కొత్తగా 8 లక్షలకు పైగా వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చాం. కానీ డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్న రాష్ట్రాల్లో ఇంకా డీజిల్ ఇంజన్లే ఉన్నాయి. ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ వ్యాపార కోణంలో చూస్తే, కేసీఆర్ మాత్రం మానవీయ కోణంలో చూస్తున్నారు'అని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ రూ. 37 వేల కోట్లు వెచ్చిం-చారు. బషీర్‌బాగ్ కాల్పులకు కేసీఆర్ కారణమనడం హాస్యాస్పదం. విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ నాటి సీఎం చంద్రబాబుకు డిప్యూటీ స్పీకర్ హోదాలో కేసీఆర్ లేఖ రాశారు. తెలంగాణ ఉద్యమమే కరెంటు నుంచి పుట్టింది. కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పార్టీలు మారుతుంటే కేసీఆర్ పదవులను గడ్డిపోచల్లా వదులుకున్నారు. ఉచిత విద్యుత్ వద్దన్న చంద్రబాబును ప్రజలు ఇంటికి సాగనంపారు'అని అన్నారు. '65 లక్షల మంది రైతుల ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి రావాల్సిన రూ.35 వేల కోట్లు వదులుకున్న చరిత్ర మా ప్రభుత్వానిది. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలి'అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ విధానాలపై మాట్లాడిన దాసోజు శ్రవణ్‌కు బెదిరింపు కాల్స్ చేయడాన్ని ఆయన ఖండించారు. రాజా సింగ్ నియోజకవర్గంలో ఆసుపత్రి సమస్యలపై మాత్రమే తనను కలిశారన్నారు.

# సెల్ఫీ విత్ 'జలయజ్ఞం'

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ హయాంలో చేపట్టి పూర్తి చేసిన ప్రాజెక్టులు, కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైనా తెలంగాణ ఏర్పాటయిన తర్వాత బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టుల వద్దకు భట్టి వెళ్లనున్నారు. సదరు ప్రాజెక్టును ఎప్పుడు ప్రారంభించారు? ఎంత ఖర్చుతో పూర్తి చేశారు? ఎన్ని ఎకరాల ఆయకట్టు లభించింది? ఎంత మంది రైతులకు లబ్ధి చేకూరింది? అనే అంశాలను ప్రజలకు వివరించనున్నారు. స్థానిక నేతలతో కలిసి ప్రాజెక్టుల వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లలో కాంగ్రెస్ చేపట్టిన ప్రాజెక్టుల పట్ల వహించిన నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపడంతో పాటు వాస్త వంగా బీఆర్ఎస్ హయాంలో వచ్చిన కొత్త ఆయ కట్టు లెక్కను నిగ్గు తేల్చడమే ఎజెండాగా ఈ కార్య క్రమం చేపడుతున్నట్టు గాంధీభవన్ వర్గాలు తెలి పాయి. కాగా తన పాదయాత్ర విశేషాలను, అనుభ వాలను వివరించేందుకు గాను శనివారం భట్టి గాంధీభవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలను, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించనున్నట్టు భట్టి 'సాక్షి'కి వెల్లడించారు.

# క్షమాపణ చెప్పకుంటే క్రిమినల్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఈ మేరకు సుకేశ్‌కు తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసు పంపించారు. ఈ నెల 12న కేంద్ర హోం మంత్రి, రాష్ట్ర గవర్నర్, సీబీఐ డైరెక్టర్‌కు సుకేశ్ పంపిన లేఖపై తాను స్పందిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. సుకేశ్ పేరిట పేర్కొన్న ఫిర్యాదు అంతా కల్పితమని, పథకం ప్రకారం నకిలీ ఆధారాలు సృష్టించారని, నేరపూరితంగా, అక్రమంగా వాటిని తయారు చేశారని నోటీసులో పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేయడం వెనుక ప్రచార యావతో పాటు ఇతరత్రా కారణాలున్నాయని వివరించారు. అనేక క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వ్యక్తి, ప్రజా జీవితంలో ఉన్న ప్రముఖ వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని ప్రచారం కోసం, సంచలనాల కోసం, మీడియా దృష్టిని ఆకర్షించేందుకు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాడని పేర్కొన్నారు. సుకేశ్‌తో తాను ఎన్నడూ భేటీ కాలేదని, ఎలాంటి సంబంధం కూడా లేదని స్పష్టం చేశారు. తనపై చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవడంతో పాటు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నోటీసులో పేర్కొన్నారు.

**దాసోజును బెదిరించిన వారిపై చర్యలు తీస్కోండి**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచరులమంటూ బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్‌ను బెదిరించిన వారిపై వెంటనే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని హోం మంత్రి మహమూద్ అలీ, డీజీపీ అంజనీకుమార్‌ను కేటీఆర్ కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని దోపిడీ దొంగ చేతికి అప్పగించారని, ఇప్పుడతను బహిరంగ బెదిరింపులకు దిగుతున్నాడని ఆరోపించారు.

# పార్లమెంట్ బి.సి బిల్లు, మహిళా బిల్లు పెట్టాలి

## ఈ నెల 24, 25న ఛలో ఢిల్లి




విద్యా నగర్:- జూలై 14 ( వాయిస్ టూడే) : అశ్లీల దృశ్యాలు పూర్తిగా నిషేధించాలని, పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టాలని, పార్లమెంట్ లో మహిళ బిల్లు పెట్టి బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించినప్పుడే బి.సి. మహిళల కు రాజ్యాధికారం దక్కుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. జాతీయ బి.సి మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు డా. అనుసూరి పద్మ లత అధ్వర్యంలో ఈ నెల 24, 25వ తేదీలలో మహిళల రాజ్యాధికారం కోసం ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తునట్లు ఈ రోజు బి.సి భవన్ లో జరిగిన జాతీయ బి.సి మహిళల కోర్ కమిటీ నిర్ణయించడమైంది.

ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జనాభా ప్రకారం సబ్-కోటా ఇవ్వాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్ధకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. లోక్ సభలో కూడా పెట్టి పూర్తి చేయాలని కోరారు. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బి.సి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తున్నాం. బి.సి.లంటే చిన్న చూపా? అసెంబ్లీ లో మొక్కుబడిగా తీర్మాణం చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా? అని ఆయన ప్రశ్నించారు. మహిళ బిల్లు పాస్ కావాలంటే బి.సి మహిళలకు సబ్-కోటా ఇవ్వక తప్పదు. జనాభాలో సగం ఉన్న బి.సి.మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు. మహిళ బిల్లులో రాజకీయ రిజర్వేషన్ల తో పాటు విద్యా -ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్ల ను ప్రవేశపెట్టాలని కోరారు రాజకీయ రిజర్వేషన్ల ను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారు. కాని ఉద్యోగాలలో రిజర్వేషన్లుపెడితే కేంద్ర ప్రభుత్వం లోని 54 లక్షల ఉద్యోగాలలో, 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్టలలో కలిపి ఒక కోటి 80 లక్షల ఉద్యోగాలలో 90 లక్షల ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయని అన్నారు.

మహిళలకు రక్షణ కోసం ఇప్పటికీ అనేక చట్టాలు ముఖ్యంగా వరకట్న నిషేద చట్టం ,అత్యాచార, నిరోధక చట్టం, నిర్భయ చట్టం ,బాల్య వివాహాల నిరోధక చట్టం, దిశా చట్టం లాంటి 19 చట్టాలు వచ్చినప్పటికి వారి పై అత్యాచారాలు తగ్గలేదు. పురుషాధిక్యత తగ్గలేదు మహిళల రక్షణ కోసం మరిన్ని చట్టాలు తేవలసిన ఆవసరం ఉందన్నారు. మహిళలను చైతన్యం చేయాలి. అధికారంలో వాటా ఇవ్వాలని కృష్ణయ్య కోరారు.

జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత మాట్లాడుతూ స్త్రీలపై అత్యాచారాలు, హత్యలకు సినిమా రంగం కూడా తోడవుతుందన్నారు. సినిమాలలో అసభ్యకర అంశాలు ముఖ్యంగా అశ్లీల దృశ్యాలు పూర్తిగా నిషేధించాలని కోరారు. కొన్ని సీరియల్స్, సోషల్ మీడియాలు కూడా వ్యాపార దృక్పథంతో హింసను ప్రేరేపించే దృశ్యాలు ,మాటలు, డైలాగులను కొనసాగిస్తున్నారని వీటిని తొలగించాలని కోరారు.అట్టడుగు స్థాయి ప్రేక్షకులకు ముఖ్యంగా యువత సినిమా ప్రభావంతో ఒంటరి మహిళలపై అత్యాచారాలకు పాల్పడే స్థాయికి దృశ్యాలు పురిగొల్పు తున్నాయనీ నేటితరం సినిమాలు. నగ్న-అర్ధ నగ్న దృశ్యాలు యువతను చెడుదారి పట్టిస్తుందని విమర్శించారు. సమాజాన్ని ఈ సినిమాలే భ్రష్టు పట్టిస్తున్నయాని విమర్శించారు. వీలైతే సినిమా ద్వారా ప్రేక్షకులకు ఆరోగ్యకరమైన వినోదాన్ని అందిస్తూ, సమాజానికి మంచి చేసే విధంగా సినిమాలు రావాలని. సినిమా ద్వారా సమాజంలో ఉన్నటువంటి రుగ్మతలపై సమరం చేసిన దర్శకుల లోటు ప్రస్తుత తరం సినిమా పరిశ్రమలో ఎక్కువ కనిపిస్తోందనీ. ఒక సాధారణ పౌరుని కంటే కూడా ఒక సినిమా ద్వారా లక్షల మంది యువతను ప్రభావితం చేసే సినిమా దర్శకులకు, హీరోలకు సామాజిక బాధ్యత అధికంగా ఉందని గమనించి సినిమాలు తీస్తే సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందని. సినిమాలలో నైతిక, మానవ విలువలు పెంపొందించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, సతీశ్, సుభాసిని, శరత్ కుమార్, శ్రీనివాస్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



### పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించిన సూపర్డెంట్ డాక్టర్ వసుంధర

పటాన్చెరు(వాయిస్ టుడే): పఠాన్ చెరువు పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపర్డెంట్ డాక్టర్ వసుంధర, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ శ్రీనివాస్ యాదవ్ వీరి ఆధ్వర్యంలో ఆషాడ మాసం పోచమ్మ తల్లి బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, తనయుడు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి బోనాల జాతర లో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ నిన్న పటాన్ చేరు పట్టణంలో ప్రజలు ఆడపడుచుల బోనాలతో పోచమ్మ తల్లి అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు, అదే ఆనవైతిగా మరుసటి రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పోచమ్మ తల్లి దేవాలయానికి డాక్టర్స్, నర్సులు సిబ్బందితో కలిసి బోనాలతో వచ్చి వారికి ధూప నైవేద్యం సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు అందరము బాగుండాలి, ఈ ఆస్పత్రికి వచ్చే పేషెంట్స్ మంచి వైద్యాన్ని తీసుకొని ఆరోగ్యవంతంగా వాళ్ళ వాళ్ళ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో సంతోషంగాఉండాలని అమ్మవారికి మొక్కమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ వసుంధర, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ శ్రీనివాస్ యాదవ్, డాక్టర్స్, సూపర్వైజర్ ప్రభాకర్, డైరెక్టర్ కంకర్ సీను, బాలాజీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బోనాల పండుగ నిర్వహణకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి, జులై 14(వాయిస్ టుడే) బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ కార్యాలయంలో చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సంజివ రెడ్డి, పర్వత సతీష్ కుమార్ పటేల్, మూకయ్య, రవి, సంజివ పాల్గొన్నారు.

## రైతన్నకు గోవులను అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి




అమీన్పూర్ (వాయిస్ టుడే): రైతు కుటుంబ పోషణలో అండగా నిలిచే గోసంపదను రైతులకు అందించి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట, సుల్తాన్పూర్ గ్రామాలతో పాటు గుమ్మడిదల మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన రైతులకు బీరంగూడ గోశాల నుండి గోశాల నిర్వాహకులతో చేర్పించి 40 ఆవులను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన బర్రెలు ఆవులు వివిధ కారణాలతో మృతి చెందాయని తెలిపారు. దీని మూలంగా రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వారిని ఆదుకోవాలన్న మానవతా దృక్పథంతో గోవులను పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 40 గోవులను అందించామని, త్వరలోనే మరిన్ని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గోశాల నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డిపేట సర్పంచ్ కృష్ణ, తాసిల్దార్ దశరథ్, ఎంఈఓ రాథోడ్, సీనియర్ నాయకులు రాజు, గోశాల నిర్వాహకులు దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జులై 14(వాయిస్ టుడే): కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఎంపికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని, ఎవరైతే నిరుపేదలు ఉన్నారో వారిని సరైన రీతిలో గుర్తించాలని అధికారులకు సూచించారు. అంతే కాకుండా ఇదివరకే ఇల్లు ఉండి తిరిగి మంజూరు చేసుకున్న వారినీ గుర్తించి వారి దరఖాస్తు తొలగించాలని ఆదేశించారు. అంతే కాకుండా ఎవరైనా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసినా, అధికారులు కూడా ఎక్కడైనా తప్పిదం చేసినా కూడా కఠిన చర్యలు తీసుకునేందుకు ఏమాత్రం వెనుకాడ బోమని గట్టి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా ఎవరు ఒక్క రూపాయి కూడా దయచేసి ఎవరికీ ఇవ్వద్దని తెలియజేశారు. డివిజన్ వారిగా కూకట్ పల్లి నియోజకవర్గంలో మొత్తం 34 వేల దరఖాస్తులు వచ్చాయని, నేటి నుంచే ప్రతి డివిజన్లో లబ్ధిదారులు ఎంపిక జరగబోతుందని, అతి త్వరలోనే ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీసీలు రవికుమార్, రవీంద్ర కుమార్, ఎంఆర్ఓ గోవర్ధన్, సీ.ఓ లు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, జులై 14(వాయిస్ టుడే) బోనాల పండుగ పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం లోని అమ్మవారి దేవాలయాలకు సంబంధించి 104 చెక్కులు మొత్తం రూ.33 లక్షల 65 వేల రూపాయలను ఆయా దేవాలయాలకు సంబంధించిన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కులాలు, మతాల వారికి సమ ప్రాధాన్యమిస్తూ వారి ఆచార సంప్రదాయాలు ప్రకారం వారికి ప్రోత్సాహకాలను అందిస్తున్నారని అన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా బోనాలు, బతుకమ్మ పండుగలు ఇంతగా విస్తృతం అవ్వడానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత మాత్రమే సాధ్యమైందని, నేడు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది తమ సంప్రదాయ పండుగ బోనాలను బతుకమ్మలను చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు.జీయో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు గ్రామంలో ఆషాడం మాసం బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించిన కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్



పటాన్చెరు (వాయిస్టుడే): పటాన్ చేరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూరు గ్రామంలో కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం పురస్కరించుకొని శ్రీ పోచమ్మ తల్లి బోనాల జాతరను అంగరంగ వైభవం నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ కొల్లూరు గ్రామ ప్రజలకు ఆడపడుచులకు బోనాల జాతర శుభాకాంక్షలు, మన కొల్లూరు గ్రామంలో గ్రామ పెద్దలు, ఆడపడుచులు,యువత, నా మిత్రుడు డిస్కో మల్లేష్, కౌన్సిలర్ రాంసింగ్ నాయక్ అందరి ఆధ్వర్యంలో బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించాము, ఇక్కడి యువత ప్రజలు, నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ ని సత్కరించినందుకు మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు,ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు బోనాలతో గ్రామబొడ్డు రాయి నుండి భారీ ఎత్తున ఆడపడుచులు బోనాలతో డబ్బులతో పోతురాజుల విన్యాసాలతో యువత పెద్దలు నృత్యాలతో కలిసి ఊరేగింపుగా వచ్చి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి నైవేద్యం ఆరగించారు, అమ్మవారి తీర్థప్రసాదాలు తీసుకొని మా కుటుంబాన్ని మా గ్రామాన్ని చల్లగా చూడాలని మొక్కారు, కొల్లూరు గ్రామం చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు ఆడపడుచులు కొల్లూరులో బోనాల జాతర ఆకాశానికి అంబరాన్ని అంటూతాయని చాలామంది ప్రజలు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు, వచ్చే సంవత్సరం జాతర వరకు పోచమ్మ గుడి, ఎల్లమ్మ గుడికి భూమి పూజ చేసి కొత్తగ నిర్మించుకొని ఎవరు ఊహించినంతగ మన అందరం కలిసి జాతరను నిర్వహించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్, కౌన్సిలర్ రాంసింగ్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజు గౌడ్, డిస్కో మల్లేష్, రాజు గౌడ్ మిత్ర బృందం, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.



## మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

కూకట్ పల్లి, జులై 14(వాయిస్ టుడే): టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జ్ డా. మల్లు రవి జన్మదినం సంధర్బంగా వారిని కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్చాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలియచేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, కూకట్ పల్లి నియోజకవర్గం ఐఎన్టీయూసి అధ్యక్షులు నరసింహ యాదవ్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జహంగీర్, నయీమ్, శేఖర్ గజానంద్, మహేందర్, పొట్టన్న, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక డిజైన్ రంగాలపై మూడు ఇన్స్టిట్యూట్ల అనుసంధానం

### INIFD, NSDC మేధావి స్కిల్క్ ఉమ్మడి సహకారంతో ముందుకు.. డిజైన్ ఎడ్యుకేషన్లో కొత్త శకానికి నాంది




హిమాయత్ నగర్: జులై 14 (వాయిస్ టూడే) ఇంటర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్, మేధావి స్కిల్స్ యూనివర్శిటీ మరియు NSDC-సాధికారత పొందిన డిగ్రీ మరియు డిప్లొమా ప్రోగ్రామ్ల కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేధావి స్కిల్స్ యూనివర్శిటీ వ్యవస్థాపకుడు %ఛ% ఛాన్సలర్ ప్రవేశ్ దుదాని, INIFD గ్లోబల్ సిఈఓ అనిల్ ఖోస్లా మరియు బాలీవుడ్ నటుడు, సెలబ్రిటీ హెూస్ట్ అమన్ వర్మతో సహా ప్రముఖులు హాజరయ్యారు.

న్యూ ఎడ్యుకేషన్ పాలసీ కింద, ఫ్యాషన్ మరియు ఇంటీరియర్ డిజైన్లో ఈ వినూత్న ప్రోగ్రామ్లు అందించబడతాయి. మేధావి స్కిల్స్ యూనివర్శిటీ యొక్క అకడమిక్ ఎక్సలెన్స్ మరియు ప్రపంచంలోని అతిపెద్ద డిజైన్ ఇన్స్టిట్యూట్ల నెట్వర్క్ అయిన INIFD యొక్క నైపుణ్యం-నిర్మాణ పరాక్రమాన్ని మిళితం చేస్తుంది. సృజనాత్మక కళలు మరియు నైపుణ్యాలతో విద్యార్థులను శక్తివంతం చేయడం, వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజైన్ పరిశ్రమలో వారిని ఉపాధి పొందేలా చేయడం ఈ సహకారం లక్ష్యం. అన్ని డిగ్రీలు, డిప్లొమాలు మరియు సర్టిఫికెట్లు స్కిల్ ఇండియా మరియు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రామాణీకరించబడతాయి.

INIFD యొక్క గ్లోబల్ సిఈఓ అనిల్ ఖోస్లా, డిజైన్ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్ను హైలైట్ చేశారు. టాలెంట్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్యాలతో యువ INIFDianలను సన్నద్ధం చేయడం యొక్క ప్రాముఖ్యతను అతను నొక్కి చెప్పాడు. క్యూరేటెడ్ కోర్సులు డొమైన్-నిర్దిష్టంగా రూపొందించబడ్డాయి. నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్వర్క్ తో సమలేఖనం చేయబడ్డాయి. మేధావి స్కిల్స్ యూనివర్సిటీకి చెందిన ప్రవేశ్ దుదానీ ఈ కోర్సులు డిగ్రీ మరియు డిప్లొమా విద్యార్థుల ప్రాథమికాలను బలోపేతం చేస్తాయని, ఆచరణాత్మకమైన ఎక్స్పోజర్ను అందిస్తాయని తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రాక్టికల్ శిక్షణ వారి సృజనాత్మకత, నిర్ణయం తీసుకునే సామర్థ్యాలు మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది.ద చివరికి వారికి కొత్త విద్యా విధానానికి అనుగుణంగా UGC ఆమోదించిన B.VOC, M.VOC మరియు B.Des డిగ్రీలను మంజూరు చేస్తుంది. బాలీవుడ్ నటుడు ప్రముఖ హెూస్ట్ అమన్ వర్మ విద్యార్థుల అసాధారణమైన డిజైన్ నైపుణ్యాలను గుర్తించి, వారి సృజనాత్మకతను ప్రేరేపించారు. అతను ఉత్సాహంగా వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఉల్లాసమైన నృత్యం మరియు ఆస్వాదించడం ద్వారా ఈవెంట్కు ఉత్సాహాన్ని జోడించాడు. ఈ కార్యక్రమంలో సెంటర్ డైరెక్టర్ సంజయ్ సరస్వత్ మాట్లాడుతూ కెరీర్-ఆధారిత విధానం మరియు ప్రపంచ దృక్పథం ద్వారా సృజనాత్మకతను పెంపొందించడం ద్వారా విద్యార్థులను ప్రొఫెషనల్ ఎక్సలెన్స్కు సిద్ధం చేయడంలో INIFD యొక్క నిబద్ధతను నొక్కి చెప్పారు. INIFD హైదరాబాద్, అత్యుత్తమ కేంద్రం, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ మరియు అసాధారణమైన అవకాశాలను అందిస్తుంది. డిజైన్ రంగంలో వారి నైపుణ్యాన్ని పెంపొందించింది. దాని అసాధారణమైన పాఠ్యాంశాలు మరియు పరిశ్రమ-ఆధారిత విధానంతో, INIFD అనేక సంవత్సరాలుగా అనేక మంది డిజైన్ నిపుణులను విజయవంతంగా ప్రోత్సహించింది. గ్లోబల్ ప్లాట్ఫారమ్లలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ప్రాక్టికల్ ఎక్స్పోజర్ మరియు అవకాశాలను అందించడానికి ఇన్స్టిట్యూట్ కట్టుబడి ఉంది. 28 అద్భుతమైన సంవత్సరాల వారసత్వంతో, ఇంటర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ (INIFD) దేశంలో డిజైన్ విద్యలో విప్లవాత్మక మార్పులను కొనసాగిస్తోంది. భవిష్యత్ దృష్టి, వ్యూహాత్మక సహకారాలు మరియు పరిశోధన, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత పట్ల స్థిరమైన నిబద్ధతతో, డిజైన్ ప్రపంచంలో వేగంగా మారుతున్న డైనమిక్స్లో INIFD ముందంజలో ఉంది.



## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్

కూకట్పల్లి : జులై 14(వాయిస్ టుడే) మున్నూరు కాపు డిమాండ్స్ సాధన కోసం మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ గారి పిలుపునందుకుని రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపు కుల బంధువులందరూ ముందుకు సాగుతున్నారు. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి తేళ్ల హరికృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు భాశెట్టి నర్సింగ రావు గారి ఆధ్వర్యంలో మున్నూరు కాపు కార్పొరేషన్ డిమాండ్ 5000 కోట్ల రూపాయలు ప్రతి జిల్లాకు ఒక ఎకరా స్థలము రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి ఉత్తరాలు పంపించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం, మూసాపేట్ డివిజన్ కోఆర్డినేటర్ సప్పిడి వెంకటేష్, రాష్ట్ర సభ్యులు గున్నల వినోద్ కుమార్, యంజల పద్మయ్య, ఆకుల బాలకృష్ణ, తూము శ్రావణ్, తూము శైలేష్, తూము విజయ్, జిల్లా మనోజ్ కుమార్, డి.శివ, కోటే వేణు, తేళ్ల చంద్రశేఖర్, ఆకుల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎటిఎంను ధ్వంసం చేసిన దొంగ అరెస్టు రిమాండ్



నిందితుడు చెన్నూరి తిరుపతయ్య

జూబ్లీహిల్స్, జూలై 14 (వాయిస్ టుడే) మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైవేట్ బ్యాంకు ఎటిఎం ను ధ్వంసం చేసిన సంఘటన ఈరోజు ఉదయం నాలుగు గంటల నుండి 5 గంటల మధ్య జరిగింది. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఎస్సార్ నగర్ పరిధిలోని వెంగళరావు నగర్ డివిజన్లో గల ఎక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఏటీఎం ను, అడ్డా కూలీగా జీవిస్తున్న సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కాపుగల్లు విలేజ్ కి చెందిన చెన్నూరి తిరుపతయ్య(43) హైదరాబాదులో నివసిస్తూ, శనివారం ఉదయం నాలుగు గంటలకు ఏటీఎం లోపలికి వెళ్లి ఒక గంట పాటు ఏటీఎంను ధ్వంసం చేయుటకు ప్రయత్నించి చివరకు బయటకు రావడం జరిగింది .ఉదయం 8 గంటలకు బ్యాంకు సిబ్బంది బి శివరాం కృష్ణ ధ్వంసమై ఉన్న ఏటీఎం ను గమనించి అతని పై అధికారులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే ఉదయం 8:30 కు బ్యాంకు అధికారులు మధురానగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు యూసుఫ్ గూడా పరిసరాలలో తిరుగుతుండగా సీసీ కెమెరాలు ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కొన్ని గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్ట్ చేసిన అధికారులను సిబ్బందిని అభినందించారు.

## వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ మసాజ్ పార్లర్ దాడుల్లో హైదరాబాద్ 34 అరెస్ట్



హైదరాబాద్: పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మసాజ్ సెంటర్లపై కమిషనర్ టాస్క్ఫోర్స్, వెస్ట్ జోన్ బృందం దాడులు నిర్వహించి అక్రమంగా సెంటర్లు నిర్వహిస్తున్న 34 మందిని అదుపులోకి తీసుకున్నారు. GHMC నుండి లైసెన్స్ పొందడం, ప్రొఫెషనల్ థెరపిస్ట్లు లేకపోవడం, CCTV కెమెరాల DVR లేకపోవడం మరియు వారి మసాజ్ రూమ్లలో CCTV కెమెరాలు లేకపోవడం వంటి ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా మహిళా కార్మికులతో వినియోగదారులకు క్రాస్ మసాజ్లు చేస్తూ అక్రమంగా తమ సంస్థలను నడుపుతున్నారు. SPAలో అర్హత కలిగిన వైద్యులు మరియు ఫిజియోథెరపిస్ట్ లేరు, కస్టమర్ల ఎంట్రీ రిజిస్టర్ను నిర్వహించడం లేదు," ఆఫీషియల్స్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆఫ్ కమీషనర్ టాస్క్ ఫోర్స్ ప్రకారం, వెస్ట్ జోన్ ఎస్ఐలు మరియు అతని బృందం వెస్ట్ జోన్ పరిధిలోని అనేక మసాజ్ పార్లర్లపై దాడి చేసి, మార్గదర్శకాలను పాటించని (10) మసాజ్ పార్లర్లపై కేసులు బుక్ చేసి (34) అరెస్టు చేశారు. మసాజ్ పార్లస్ యజమానులు, వినియోగదారులు మరియు స్త్రీలతో కూడిన సభ్యులు తదుపరి చర్యల కోసం వారిని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, SR నగర్ మరియు పంజాగుట్ట పోలీస్ స్టేషన్లకు అప్పగించారు.




## తెలంగాణ గౌడ సంఘం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇన్చార్జిగా మిట్ట నిశాంత్ గౌడ్

వరంగల్ (వాయిస్ టుడే) శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకులు మిట్ట నిశాంత్ కి తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ గా మరియు వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ , తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షులు గట్టు రమేష్ గౌడ్ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు పోశాల పద్మ స్వామి గౌడ్ చేతుల్లో మీదుగా నియామక పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిశాంత్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం ఆశయాలు లక్ష్యాలు సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను కృషి చేస్తానని తెలిపారు.

## వరంగల్ రైల్వే స్టేషన్లో ప్రమాదం

హనుమకొండ (వాయిస్ టుడే) వరంగల్ రైల్వే స్టేషన్లో ప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం రైల్వేస్టేషన్లోని ఓ వాటర్ ట్యాంక్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఒకటో నెంబర్ ఫ్లాట్ఫామ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులు ఉన్న సమయంలో ఒకటో నెంబర్ ఫ్లాట్ఫామ్ వద్ద రేకుల షెడ్డుపై ఉన్న వాటర్ ట్యాంక్ కుప్పకూలిపోయింది. దీంతో అక్కడి ఉన్న ముగ్గురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే వాటర్ ట్యాంక్ పడిపోడానికి గల కారణాలపై రైల్వే సిబ్బంది ఆరా తీస్తున్నారు.

# మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ లక్ష్యంగా ముందుకు సాగాలి

రఘునాధపాలెం జులై 14(వాయిస్ టుడే) : ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ పిలుపు మేరకు పోస్టుకార్డుల ఉద్యమంలో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అధ్యక్షతన శుక్రవారం గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మున్నూరుకాపులకు మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మున్నూరుకాపులు సీఎం కేసీఆర్ కు సమస్య చేరేలా వినతి పత్రాలతో నిరసన తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్నూరుకాపులు పోస్టుకార్డు లో పెట్టి కేసీఆర్ కు చేరేలా కోయచలక గ్రామ పోస్టు బాక్స్లో వేశారు.



ఈ సందర్భంగా ఆకుల గాంధీ మాట్లాడుతూ మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధన దిశగా మున్నూరుకాపు లు సమిష్టిగా ఐక్యతతో పయనించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరుకాపు లు 40 లక్షల మంది జనాభా ఉన్న నిరుపేదల సంక్షేమం కొరకు,ప్రభుత్వం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది 5 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో మున్నూరుకాపు లు వెనుకబడి ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో మున్నూరుకాపు విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్స్ కొరకు ఎకరం స్థలం కేటాయించి,2 కోట్ల నిధులు మంజూరు చేయాలని సూచించారు. మున్నూరుకాపులు డిమాండ్ల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమించాలని గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల బిక్షమయ్య, పుల్లయ్య, పొన్నం వెంకటేశ్వర్లు,భాస్కర్ రావు,సత్యవతి, లీలమ్మ, కళావతి, సరోజిని పాల్గొన్నారు.



## హైదరాబాద్లో నేడు జరిగే బీసీల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బైరి రవికృష్ణ**

హనుమకొండ (వాయిస్ టుడే): బీసి ముఖ్యమంత్రితో పాటు మిషన్ 60 (బీసీలకు 60 ఎమ్మెల్యే టికెట్లు) డిమాండ్ తో ఈ రోజు ఎల్బినగర్, హైదరాబాద్ లోని కెబిఆర్ కన్వెన్షన్లో నిర్వహించ తలపెట్టిన బీసీల రాజకీయ ప్లీనరిని విజయవంతం చేయాలనీ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ పిలుపునిచ్చారు, శుక్రవారం రోజున హన్మకొండ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశనికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 10 వేల మంది ప్రతినిధులతో నిర్వహించే బీసిల రాజకీయ ప్లీనరి తెలంగాణలో రాజకీయాలను శాసించబోతుందన్నారు,ఈ సమావేశంలో బీసిల రాజకీయ భవిష్యత్ ను నిర్ణయిస్తామని అన్నారు,ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థి ముఖ్యమంత్రి చేయటంలో విఫలం అయ్యాయి అన్నారు , పైగా తెలంగాణలోని బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అగ్రకుల నాయకులకే పార్టీ పగ్గాలు అప్పజెప్పారని అన్నారు,ఇంత కాలం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేత బండి సంజయ్ ని సైతం తప్పించి అగ్రకులాలకే బాధ్యతలు అప్పజెప్పారని ఆరోపించారు,దీన్ని బట్టి చూస్తే తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలకు బీసిల రాజకీయ ప్రయోజనాలు అవసరం లేదన్నారు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి కేవలం పిడికెడు శాతం ఉన్న అగ్రకులాలకే పెత్తనం ఇచ్చి 60 శాతం ఉన్న బీసీల ఓట్లు ఏవిధంగా అడుగుతున్నారని ప్రశ్నించారు, ఈ విధంగా అందరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలు ఉంటే మిగతా ఎస్సీ,ఎస్టీ, బీసీలు మీకు ఓట్లు ఎలా వేయాలో చెప్పాలనీ అన్నారు, గడిచిన 76 సంవత్సరాలనుండి ఇప్పటి వరకు జనాభాలో అత్యదిక భాగం ఉన్న బీసీలకు ఏ పార్టీ కుడా ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేదని అందుకే 'ఓటు మాదేసీటు మాదే'… 'మేమెంతో మాకంతా' అనే నినాదంతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 60 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి లేనిపక్షంలో అగ్రకుల ఆధిపత్య పార్టీలకు బుద్ధి చెప్తామన్నారు, బహుజనులకు ఓటు చైతన్యం కల్పించి ఊరూరా, పల్లె, పల్లె, పట్టణాలల్లో సైతం తిరిగి బీసీల ఓట్లు బీసీలకే వేసే విధంగా చైతన్యం చేస్తామని అగ్రకుల ఆధిపత్య పార్టీలకు చరమగీతం పాడేందుకు రాజ్యాధికారం వైపు బీసిలందరిని తీసుకెళ్లడమే ఈ రాజకీయ ప్లీనరి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు,మీరిచ్చే రాయితీలు, సబ్సిడీలు, స్కాలర్ షిప్ లు మమ్ముల్ని సంతృప్తి పరచలేవన్నారు,రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా సీఎం పీఠమే అజెండగా బీసీ రాజకీయ ఉద్యమాన్ని మొదలు పెడతామని హెచ్చరించారు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు హైదరాబాద్ ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు కనువినీ ఎరుగని రీతిలో బీసీల రాజకీయ ప్లినరీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు,ఈ సభకు వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి అన్ని బీసీ కులాల నాయకులు స్వచ్ఛందగా పెద్ద ఎత్తులో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యకులు ఈవి శ్రీనివాస్ రావు, దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, కాసగాని అశోక్ గౌడ్, బీసీ మహిళ నాయకురాళ్లు తమ్మేలా శోభరాణి, సోమ లక్ష్మి, మంజుల, సులోచన బీసీ సంక్షేమ సంఘము జిల్లా నాయకులు ఓడేతల రాము, పంజాల మధు, శ్రీపతి గోపి, తాళ్ళపెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారని తెలిపారు.



### స్మార్ట్ సిటీ పనులను క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన హనుమకొండ కలెక్టర్

హనుమకొండ (వాయిస్ టుడే) పుస్తకాలకు ఆర్.ఎఫ్.ఐ.డి (రేడియో ఫ్రీక్వెన్సీ డిటెక్టర్) ట్యాగులను అమర్చాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి నగరంలో స్మార్ట్ సిటీ పథకంలో భాగం గా నగరం లో కొనసాగుతున్న భద్రకాళి బండ్, పోతన ట్రాన్సుర్ స్టేషన్, రీజనల్ లైబ్రరీ, అజర హాస్పిటల్ ప్రాంతంలో నిర్మిస్తున్న కల్వర్టు, వడ్డేపల్లి బండ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో కొనసాగుతున్న పలు స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పురోగతి గురించి సమీక్షిస్తామని ఇందుకోసం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి పర్యటించడం జరుగుతుందని, భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనులను సెప్టెంబర్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని, కాకతీయ మ్యూజికల్ గార్డెన్ వైపు ఉన్న గోడను తొలగించి పోతన ట్రాన్సుర్ స్టేషన్ వైపు ఉన్న కాంక్రీట్ పనులను ఒక నెలలోపు పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని, లాండ్రో మార్ట్ ప్రాంతంలో ల్యాండ్ స్కేప్ పనులను పూర్తి చేయాలని సి.హెచ్.ఓ ను కలెక్టర్ ఆదేశించారు. రంగం పేట లో గల రీజనల్ లైబ్రరీలో ఈ-లైబ్రరీ సౌకర్యాన్ని అందుబాటు లోకి తీసుకువచ్చి వివిధ అంశాలకు చెందిన 4-5 వేల పుస్తకాలను చదువుకునేలా అందుబాటులో ఉంచడం అభినందనీయమని, వడ్డేపల్లి బండ్ ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్ అక్కడ రిటైనింగ్ వాల్ ను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

## మహంకాళి ఆలయానికి గంగాళం బహూకరణ



వరంగల్(వాయిస్ టుడే) గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగసాయిపేట మహంకాళి దేవస్థానానికి మహిళా భక్తులు ఆరువేల రూపాయల విలువగల గంగాళం, రాగి చెంబు లను అమ్మవారికీ బహుకరించడం జరిగింది. దేవస్థానం ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాస చార్యులు , కమిటీ సభ్యులు పాకాల లింగమూర్తి పాకాల చక్రపాణి పాకాల మనోహర్ సమక్షంలో వీటిని ఆలయానికి బహుకరించారు కార్యక్రమంలో ఇటికాల సంధ్యారాణి మిట్టపల్లి రమ పెద్ది మమత శంకేసి చిన్నరమ బజ్జూరి జయ గౌరీ మదూరు సంధ్య పోగుల సుధా చిట్ల ఉష కొల్లూరి కృష్ణవేణి సకినాల సునీత ఇలా సాగరం శ్రీదేవి జ్యోతి నాగపూరి రాధిక అంబటి మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల భవనానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



నాగర్ కర్నూల్ /అచ్చంపేట, జూలై 14 (వాయిస్ టుడే) అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముదిరాజుల భవనానికి ముదిరాజులతో కలిసి శుక్రవారం భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్, BRS పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల భవన నిర్మాణానికి తనవంతు సహాయ, సహకారం అందిస్తానని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గజమాల వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ తులసిరాం, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, లోక్యనాయక్, తిరుపతి యాదవ్, గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై కరువైన పర్యవేక్షణ




కామారెడ్డి / పిట్లం, జూలై 14 (వాయిస్ టుడే)పిట్లం మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని ఎంపీపీ కవిత విజయ్ అన్నారు . ఆమె మాట్లాడుతూ పిట్లం మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అనేది బహిరంగ రహస్యం మండల కేంద్రంలోని పలు పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని .పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని పాఠశాలలో క్వాలిఫై టీచర్లు లేరని పాఠశాలలో ప్లేగ్రౌండ్స్ లేవని పాఠశాలల బస్సులకు ఫిట్నెస్ లేవని పాఠశాల తరగతి గదిలలో కనీసం సెక్షన్లు కూడా ఏర్పాటు చేయకుండా ఒకే గదిలో సుమారుగా వందల వందల సంఖ్యలో విద్యార్థులు కూర్చోబెట్టి విద్యాబోధన చేస్తున్నారని పాఠశాలలో కనీస అర్హత కలిగిన చదువుతో కూడిన టీచర్లు లేకపోవడంతో విద్యార్థులకు బోధన సరిగా జరగడం లేదని తెలుస్తుంది. పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని పట్టి క్రీడలు ఆడడానికి ప్రతి పాఠశాలలో ప్లేగ్రౌండ్ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నప్పటికీ ఏ పాఠశాలలలోనూ ప్లే గ్రౌండ్ లేకపోవడం శోచనీయం. ప్రైవేటు పాఠశాలలపై పర్యవేక్షణ చేయవలసిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఎంతో సోషనీయం ప్రైవేట్ పాఠశాల యజమానులు ఇచ్చే ముడుపులకు ఆశపడి పాఠశాలలో వసతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా పట్టించుకోకుండా అధికారులు ఉండడం చాలా దారుణం .పాఠశాలలో ఉపయోగించే బస్సులు ఫిట్నెస్ సర్టిఫికెట్లు లేకపోవడం వలన ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే అట్టి ప్రమాదానికి ఎవరూ బాధ్యులు అనేది చర్చనీయాంశంగా మారింది. ఇకనైనా ప్రైవేటు పాఠశాలలపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

## అగ్నిమాపక అవగాహన సదస్సు

కామారెడ్డి పట్టణం, జూలై 14 (వాయిస్ టుడే) జిల్లా జడ్జి మరియు చైర్పర్సన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో అగ్నిమాపక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధమ శ్రేణి న్యాయమూర్తి భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడారు జిల్లా న్యాయస్థానంలో పనిచేసే వారికి అగ్నిమాపక సదస్సు ద్వారా అందరికీ గుర్తు చేసే విధంగా చాలా బాగుందని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అందరికీ అర్థమయ్యే విధంగా చూపించడం జరిగిందని అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు, ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్ గౌడ్, నంద రమేష్, దామోదర్ రెడ్డి, అశోక్, న్యాయశాఖ ఉద్యోగుల అధ్యక్షులు భుజంగరావు, శ్రీదేవి, శ్రీధర్ ,వెంకటరెడ్డి చంద్రసేనారెడ్డి, న్యాయవాదులు శ్యామ్ రావు, జగన్నాథం, సిద్ధి రాములు, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సయ్యద్ మహమ్మద్ అలీ, రవీందర్ రెడ్డి, బాలరాజు, సాయిలు, లక్ష్మణ్, జలంధర్, వెంకట్ శ్రావణ్ రమేష్ పాల్గొన్నారు.

# కేంద్రంలో ప్రత్యేక ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

**చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలి**

**కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జనగణన చేపట్టాలి: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



కోదాడ ,జూలై 14(వాయిస్ టుడే): జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో ఓబిసిలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోదాడ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈనెల 27 28 తారీకుల్లో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ......కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖని ఏర్పాటు చేయాలని, జాతీయ జనగణనలో బిసి కుల గణన చేపట్టాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్ లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, కౌన్సిలర్ కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్,ఎంపిటిసి సైదులు, బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురగాని రాంబాబు గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, నాయకులు తుగరు రమేష్, పెరుగు సురేష్ యాదవ్, బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదగోని నరేందర్ గౌడ్, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్, బీసీ నాయకులు వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జిపి వర్కర్స్‌కు సర్పంచుల అండ

కోదాడ,నడిగూడెం :జులై 14(వాయిస్ టుడే): గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఉద్యోగ,కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 9 వ రోజు శుక్రవారం న వారికి సంఘీ బాగంలో భాగంగా ముఖ్య అతిథిగా కరీవిరాల గ్రామ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ మండల కేంద్రంలో పాల్గొని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి,కనీస వేతనం 19500 చెల్లించాలి, జీ వో 51 రద్దు చేసి 60 వ జీ వో అమలు చేయాలి,ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల భీమా సౌకర్యం కలిగించాలని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఉత్తమ్ యువసేన ఆధ్వర్యంలో కార్మికులకు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ మహిళా నాయకురాలు వేపూరి తిరుపతమ్మ గోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల సోమయ్య సిఐటియు మండల అధ్యక్షులు మల్లెల వెంకన్న సిబ్బంది నాగరాజు ,వేణేష్ ,అరవింద్ ,విజయ్ ,మను వంశీ, శ్రీకాంత్, శ్రీరామ్, మధు, భాను, మహేష్ ,నాయకులు ,పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## పరామర్శ



కోదాడ/ నడిగూడెం: జులై 14(వాయిస్ టుడే): నడిగూడెం మండల కేంద్రంలో నిన్న జరిగిన టిఆర్ఎస్ పార్టీ కరెంటు నిరసన కార్యక్రమంలో దళిత ఎంపీపీ యతాకుల జ్యోతి మధు బాబుకి అవమాన జరిగిందని వార్తాపత్రికలలో చూసి తోటి ఎంపీపీని పరామర్శించాలనే ఉద్దేశంతో కోదాడ పట్టణంలో వారి గృహానికి వెళ్లి ఎంపీపీని పరామర్శించినారు. అనంతగిరి మండల జడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి , చిలుకూరు మండల జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు ,చిలుకూరు మండలం ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్‌కు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి సంఘీభావం



కోదాడ/నడిగూడెం: జులై 14(వాయిస్ టుడే): ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేదాకా సమ్మె విరమించవద్దని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. తొమ్మిదవ రోజు సమ్మె శిభిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపి అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో అనునిత్యం వీధులన్ని పరిశుభ్రం చేస్తూ పలు విధాలుగా చాకీరి చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినేంట్ చేయకుండా కాలయాపన చేస్తూ వారి జీవితాలతో ఆటలాడుకోవడం సరైంది కాదని అన్నారు. జివో 60 ప్రకారం పెంచిన జీతాలను అమలు చేయాలని అన్నారు.మల్టీ పరపస్ విధానంతో సిబ్బంది పని చేయ లేక పోతున్నారని వారు వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగిన గ్రామ పంచాయతీ కార్మికుల పోరాటానికి ప్రభుత్వం దిగిరాకపోతే ప్రజలు పాలకవర్గాన్ని ప్రతిఘటిస్తారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షులు చెమట నాగరాజు, షేక్ సుభాని కంభంపాటి మధు సూదన్, పుట్ట శ్రీకాంత్, తిరపయ్య, అనిల్ వెంకన్న గురవయ్య నాగభూషణం మొత్తం గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నడిగూడెం మండల కేంద్రానికి 108 అంబులెన్స్ మంజూరు చేయాలని విద్యుత్ శాఖ మంత్రికి వినతి

**డి.ఎస్.పి అమర గాని కృష్ణయ్య గౌడ్**



కోదాడ/నడిగూడెం: జులై 14(వాయిస్ టుడే) నడిగూడెం మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన కోమరాజు వెంకట వెంకటల లక్ష్మణరావు శతవర్ధంతి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కి మండల కేంద్రంలో అంబులెన్స్ సౌకర్యం లేక చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న నడిగూడెం మండలానికి అంబులెన్సు సౌకర్యం కల్పించి ప్రజలకు సౌకర్యాలు పెంచాలని మంత్రి కి వినతిపత్రం అందజేశారు. అంబులెన్స్ మంజుర చేస్తామని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య తెలిపారు.

# భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**కాంగ్రెస్ హయంలోనే గ్రామాల అభివృద్ధి..**
**రాష్ట్రంలో బీఅర్ఎస్ పతనం మొదలైంది**



ఇంద్రవెల్లి : జులై 14 : నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం పట్టణ అధ్యక్షుడు జహీర్ కు సన్మానం అనంతరం పేద ప్రజల బ్రతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమాసే వెంకటరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్ తో పాటు కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని అన్నారు. గతంలో పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో బీఅర్ఎస్ పార్టీ పతనం మొదలైందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాయక్వాడ్ భగవాన్, సోన్ కాంబ్లే జితేందర్, సోన్ కాంబ్లే ప్రకాష్, సేవాదళ్ మండల అధ్యక్షుడు చాహాకటి మానిక్ రావు, ఖానాపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఆత్రం కళ్యాణ్, నాయకులు కోడప అచపత్, తోడసం శ్రీనివాస్, వెడ్మ కోసేరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మరియు గిరిజన శాఖ మంత్రి వర్యులను కలిసిన బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు





అదిలాబాద్: శుక్రవారం హైదరాబాద్ లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు గిరిజన శాఖ మంత్రి శ్రీమతి రాథోడ్ సత్యవతి గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఇచ్చొడ మండలంలోని ముఖ్రా గ్రామం వద్ద నిర్మించిన నూతన బ్రిడ్జి ప్రారంభోత్సవానికి అదేవిధంగా ముఖ్రా - కె గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవంలో పాల్గొనాలని మరియు బోథ్ నియోజకవర్గంలో నూతన సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. దీనికి మంత్రులు సానుకూలంగా స్పందించారు. అనంతరం బోథ్ నియోజకవర్గంలో రెండవ విడతలో నూతన బీటీ రోడ్లు మంజూరు చేయాలని బోథ్ శాసన సభ్యులు శ్రీ రాథోడ్ బాపురావు కోరారు. దీనికి మంత్రులు సానుకూలంగా స్పందించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్‌ను బహిర్గతం చేయాలి

**టి బి హెచ్ పి ఎస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకిట పోశెట్టి డిమాండ్**



బైంసా: శుక్రవారం జిల్లా కేంద్రంలోని బైంసా మండలంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ బిసి హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకిట పోశెట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి జనభా ప్రకారం సమగ్ర కుటుంబసర్వే రిపోర్ట్ ను బి ఆర్ స్ పార్టీ నివేదికను బహిర్గతం చేయాలి. తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్. సుంకెట. పో శెట్టి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ నివేదికను బహిర్గతం చేయటానికి కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తుంది, కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ నివేదికను బహిర్గతం చెస్తే బీసీ ల జనాభా తొ పాటూ బీసీ ల ఆర్థిక, సామాజిక, రాజకీయా, స్థితి గతుల గురించి తెలియ పరచి నట్లయితే, బీసీ లు తిరుగు బాటు చేస్తారన్న బయం తొ, చేస్తాలేరు. అదె విదంగా బీసీ లకు రానున్న అసెంబ్లీ ఎన్నికల లొ జనాభా దామాషా ప్రకారం 60. సీట్లు ఇవ్వాలి. మరియు బీసీ అభ్యర్థిని ముఖ్య మంత్రి గా ప్రకటించి అమలు చెయాలి. బీసీ లకు చట్ట సభలో రిజర్వేషన్లు అమలు చేయాలి. లేని ఎడల రానున్న అసెంబ్లీ ఎన్నికల లో తెరాస పార్టీకి బీసీ లు ఓటు ద్వారా గుణ పాఠం చెప్పి తీరు తామాని, హెచ్చరించడం జరిగిందిద. ఈ ఈ సందర్భంలో భైంసా పట్టణం లో పాత్రికేయులతొ మాట్లాడరు. ఈ సమావేశంలో తెలంగాణ బిసి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ సిబ్బంది పర్మనెంట్ చేయాలి

నాగర్ కర్నూల్/అమ్రాబాద్ జూలై 14 (వాయిస్ టుడే): అమ్రాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పర్మనెంట్ చేయాలని వేతనాలు పెంచాలని కారోబార్ బిల్ కలెక్టర్లు పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని అమ్రాబాద్ కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అచ్చంపేట డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు గ్రామపంచాయతీ సిబ్బందికి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే వారికి ఉద్యోగ భద్రత పర్మినెంట్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బాలింగం గౌడ్ డీసీసీ కార్యదర్శి రెన య్యా %అంబఎ% తాలూకా అధ్యక్షుడు సంతోష్ లడ్డు యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు పంబలి బుచ్చయ్య ఎంపిటిసి నవీన్ పద్మ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్ డాక్టర్ వెంకటయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి కైరత్ పదరా మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ యూత్ కాంగ్రెస్ నాయకులు రామాంజనేయులు నాగార్జున నరహరి తిరుపతయ్య మాజీ ఎంపిటిసి కేశవులు ఆబ్బు బిక్షపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై శిక్షణ శిబిరం



కామారెడ్డి కలెక్టరేట్, జులై 14 (వాయిస్ టుడే): కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం రక్తహీనత, బాల్య వివాహాల నిర్మూలనపై యునెస్ఎఫ్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. బాలికలలో రక్తహీనత లేకుండా అవగాహన కల్పించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, బాలికలు రక్తహీనతకు లోను కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఐకెపి అధికారులు, ఉపాధ్యాయులు తెలియజేయాలని చెప్పారు. రక్తహీనత కలిగిన బాలికలు చదువుపై ఏకాగ్రత ఉండదని తెలిపారు. పాఠశాలకు వరుసగా గైరాజర్ అవుతారని చెప్పారు. రోగనిరోధక శక్తి తగ్గి అధికంగా ఇన్ఫెక్షన్కు గురయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. లక్షణాలున్న బాలికలను గుర్తించి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త పరీక్షలు చేయించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో బాల్యవివాహాలు నిర్మూలించాలని చెప్పారు. 18 ఏళ్లలోపు బాలికలకు వివాహం చేస్తే కలిగే నష్టాలను వారి తల్లిదండ్రులకు వివరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,సిడబ్ల్యూసి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, యూనేసెఫ్ అధికారులు సుబ్బారెడ్డి, కృష్ణ, ఇంచార్జ్ ఐసిడిఎస్ పిడి రమ్య, డిపిఎం రమేష్ బాబు, ఐకెపి అధికారులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో వంట వార్పు

మునగాల 14 జులై 2023 (వాయిస్ టుడే) గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మునగాల మండల కేంద్రంలో 9వ రోజు రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా వంట వార్పు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని ప్రమాదం జరిగి మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ పంచాయతీ సిబ్బంది వెంకన్న ముత్తయ్య రాజేష్ లక్ష్మణ్ నాగేష్ రమేష్ ఉదయమా మరియమ్మ జె బజారు కౌసల్య డి రవి డి రాజు బి సీతారాములు శంకర్ సైదులు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటున్న ఎకైక పార్టీ బిఆర్ఎస్

**ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్**



కోదాడ ,జులై 14(వాయిస్ టుడే): కార్యకర్తలే పార్టీకి పెట్టని కోటలని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటున్న ఎకైక పార్టీ టిఅర్ఎస్ మాత్రమే నని, దేశంలో ఇలాంటి పార్టీ లేదని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. 60లక్షల సైన్యం ఉన్న పార్టీ కూడా ఇదే అన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, వారికి ఉచిత బీమా చేసి, వారు చనిపోతే, వారి కుటుంబానికి ఆసరాగా ఉంటున్న పార్టీ కూడా ఇదే అన్నారు. సీఎం, పార్టీ అధ్యక్షులు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల కృషి వల్ల ఇవ్వాళ టిఆర్ఎస్ బిఆర్ఎస్ గా మారిందని చెప్పారు. పార్టీ కార్యకర్తలు కూడా పార్టీ కి అండగా ఉండాలని చెప్పారు. నడిగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన పార్టీ క్రియాశీల కార్యకర్త రెడ్డిపల్లి రమేష్ కొద్ది నెలల క్రితమే ప్రమాదవశాత్తు మరణించగా, ఆయన భార్య శైలజకు పార్టీ బీమా రూ.2 లక్షల చెక్కు ను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆయన కు అందచేశారు. కాగా అతని భార్య శైలజ పార్టీకి, పార్టీ అధినేతలు కెసిఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ లకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంజపల్లి నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు బండారు గురవయ్య, మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, చనుపల్లి ఉప సర్పంచ్ గరిడేపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికుల నిరవధిక సమ్మె

కామారెడ్డి జిల్లా:జులై 14(వాయిస్ టుడే ప్రతినిధి): తాడ్వాయి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగ భద్రత కల్పించాలని, అలాగే వేతనాలు పెంచాలని టెంటు వేసుకొని, జులై ఆరో తేదీ నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు , ఈ సందర్భంగా తాడ్వాయి మండలం గ్రామపంచాయతీల ఉద్యోగుల, పారిశుద్ధ కార్మికుల,అధ్యక్షులు తాటిపాముల, శివానంద మాట్లాడుతూ, ఈనెల ఆరో తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె భాగంగా తాడ్వాయి మండలం కేంద్రంలో తొమ్మిదవ రోజు సమ్మెలో తమ సమస్యలను డిమాండ్ చేశారు , సమ్మె నిరోధిక లో భాగంగా మాట్లాడుతూ, 2018 ఆగస్టులో 43 రోజులు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులందరము సమ్మె చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టిందని వివిధ రకాల కేటగిరి రద్దుచేసి పారిశుద్ధ కార్మికుల రోడ్డున పడవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ ప్రతి నెల జీతాలు వేయక రెండుమూడు నెలలకుకు ఒకసారి జీతాలు రావడంతో కుటుంబం నడపలేక బయట కూలి పని చేయలేక కుటుంబం ఆర్థిక అస్తవ్యస్తతలతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేస్తూ, కరోన కోవిడ్ వైరస్ టైం లో ప్రాణాలకు తెగించి గ్రామంలో చెత్తాచెదారం జంతువులు కుళ్లిపోయిన శవాలు తొలగింపు మురికి కాలువలను శుభ్రం చేస్తుంది పారిశుద్ధ కార్మికులు, మరణాలతో సహా



జీవనం చేస్తున్నారని, సరైన ఉద్యోగ భద్రత లేక ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో తెలియక భయం పడుతూ ఉద్యోగం పారిశుద్ధ పనులు చేయవలసి వస్తుందని తెలియజేశారు, తాము ప్రభుత్వం పై వ్యతిరేకంగా కొట్లాడటం లేదని రాజకీయ పార్టీలు కానీ ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని తమ పన్ను గుర్తించి న్యాయం చేయాలని కోరుతున్నామని తమ యొక్క డిమాండ్ల నెరవేర్చాలని కోరుతున్నామని తెలియజేస్తూ, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మిట్ చేయాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని , అలాగే పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ ను 19000 పంపు ఆపరేటర్లు ,ఎలక్ట్రిషన్లు డ్రైవర్లు, కారుబారులో ,బిల్ కలెక్టర్లకు 19500 నెలసరి వేతనం నిర్ణయించాలని, తెలియజేస్తూ, కారబర్ బిల్ కలెక్టర్ సహకార దర్శనం నియమించాలని, జీవో 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరీలన్నిటిని యధావిదంగా కొనసాగించాలని, ప్రమాదం జరిగిన మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని అలాగే ఉద్యోగంలో కార్మికులు మరణిస్తే వారి దహన సంవత్సరాలకు 30,000 రూపాయలు ఇవ్వాలని అలాగే వారి కుటుంబానికి,ఆర్థిక సహాయం చేస్తూ వారి ఇంటి సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డాక్టర్ డ్రైవర్లకు పంచాయతీరాజ్ డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్ సరిపడా చెప్పులు సభ్యులు నూనెలు వాటికి నగదు రూపంలో అలవెన్స్ చెల్లించాలని, పారిశుద్ధ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత సరైన జీతన వేతనం ఇవ్వాలని కోరుతున్నామని తెలియజేశారు, ఆ సమస్యలు నిరబర వరకు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో పాల్గొంటామని కొన్ని గ్రామాల్లో ప్రైవేటు రోజువారి కూలీలతో చెత్త చదరం తీసివేస్తున్నారని , తమ సమస్యను పక్కనపెట్టి ఇలాగే చేస్తూ పోతే గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల సమ్మెను ఉద్రేకత్వం చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షులు తాటిపాముల, శివానందం ఉపాధ్యక్షులు, శ్రీనివాస్ ,కార్యదర్శి బాపూరావు, కోశాధికారి గంగారం ,స్వామి , శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులందరూ పాల్గొన్నారు.



## జీపీ కార్మికుల సమ్మెకు బిఎన్ఆర్ కేఎస్ సంఘీభావం

రఘునాథపల్లి,జులై 14, (వాయిస్ టుడే) ఇట్టి ఈ నాటి 9వరోజు నిరవధిక సమ్మెకు భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిదులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ కార్మికులను ఉద్దేశించి భవన నిర్మాణ రాష్ట్ర ప్రచార కార్యదరి రాసమల్ల కొమురయ్య మాట్లాడుతూ... ఇన్ని రోజుల సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదు. గ్రామాలలో చెత్త, చెదారంతో మురికి కూపాలు అయినాయి. వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడుచున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి కార్మిక, ఉద్యోగుల సమ్మెలను డిమాండ్లను నెరవేర్చాలి. లేకుంటే సమ్మెను సాగదీస్తే కార్మికులతో సహా మేము కూడా పెద్ద ఎత్తున అసెంబ్లీ ముట్టడి చేస్తాము అని హెచ్చరించారు. ఈకార్యక్రమములో జిల్లా అధ్యక్షులు వాతాల యాదగిరి. జిల్లా కోశాధికారి తూడి, అంజయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి చిన్న పాకరత్నం. కొమ్మగల్ల క్రిష్ణ, బొమ్మర్ల. యాకయ్య కుమ్మరికుంట్ల, సాయిలు, కదారి, శ్రీనివాస్, ఇమ్మడిశెట్టి కర్ణాకర్ పాల్గొన్నారు. మరియు వివిధ గ్రామాల ఉద్యోగ, కార్మికులు పాల్గొన్నారు.



## లక్ష్మీపూర్ బిసి గురుకులంలో ఘనంగా బోనాల పండుగ

జగిత్యాల జిల్లా బ్యూరో(జులై 14,23)వాయిస్ టుడే: ప్రపంచ మానవాళి క్షేమాన్ని కోరుతూ లక్ష్మీపూర్ లోని మహాత్మా జ్యోతిబాపులే బిసి బాలికల గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ బోనాలను చేపట్టారు. ప్రిన్సిపల్ మమత నెత్తిన బోనాలను ఎత్తుకొని ముందుకు సాగగా పోచమ్మ బోనాల కార్యక్రమం ఆసాంతం లక్ష్మీపూర్ గ్రామస్తులను ఆకట్టుకొంది. లక్ష్మీపూర్ గ్రామ పోచమ్మ కు గురుకులం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమముతో గురుకుల విద్యా సంస్థ గ్రామ ప్రజల సంక్షేమాన్ని కోరుతున్నారన్న భావన స్థానికుల్లో నెలకొంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమత మాట్లాడుతూ గ్రామీణ ప్రజల దేవత పోచమ్మ అని ఎందరో విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి గురుకులంలో ఉంటారని వీరందరి గ్రామదేవతను గుర్తుచేసి విద్యార్థుల విశ్వాసాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని అందులో భాగమే పోచమ్మ బోనాలని ప్రిన్సిపాల్ మమతా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల టీచర్స్ తోపాటు విద్యార్థినిలు, సిబ్బంది ఉన్నారు.

## మద్యం దుకాణాల సమాచారం కోసం ఆర్ టి ఐ క్రింద దరఖాస్తు

**జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ రెడ్డి మోహన్ రెడ్డి**




కామారెడ్డి జిల్లా:జులై 24( వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల్లో అంచలంచలుగా మద్యం షాపులను, గ్రామాల్లో బెల్ట్ షాపులను విచ్చలవిడిగా ఏర్పాటు చేసి, గ్రామాలలో మద్యం మహమ్మారి కుటుంబాల ఆర్థిక వ్యవస్థలను, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. కావున ఆప్కారి జిల్లా అధికారికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి ఇప్పటివరకు ఎన్ని నూతన వైన్ షాపులకు, బార్లకు, పరిమిషన్ రూములకు అనుమతులు ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో, జిల్లాలో ఎన్ని వైన్ షాపులు, బార్లు, పర్మిషన్ రూములు ఎన్ని ఎక్కడెక్కడ ఉన్నాయో, ఏ సమయము నుండి ఏ సమయం వరకు నడుస్తున్నాయో, గ్రామాల్లో ఏ గ్రామంలో ఎన్ని బెల్ట్ షాపులకు అనుమతించారు. ఎన్ని బెల్ట్ షాపులు నడుస్తున్నాయో పూర్తి వివరాలను సమాచార హక్కు చట్టం 2005 క్రింద పోటీ వివరాలు ఇవ్వగలరని, కామారెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి సమాచారం కోరారు.

## గ్రామ పంచాయతికి వాటర్ ఫ్రీజర్ డొనేట్



కరీంనగర్, జూలై 14 (వాయిస్ టుడే): లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ – బొమ్మకల్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతికి వాటర్ ఫ్రీజర్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మరియు క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పురుమల్ల శ్రీనివాస్, లయన్ చింతల కిషన్ పటేల్, మాసినేని చక్రధర్, లయన్ సభ్యులు, గ్రామ పంచాయతి సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వీపర్లు లేక విద్యార్థులు అవస్థలు



మక్తల్, జులై.14 (వాయిస్ టుడే) మాగనూరు మండల పరిధి అడవి సత్యారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్లు లేక విద్యార్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా మారాయి కొన్ని రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలి కోరుతూ స్వీపర్లు సమ్మెకు నిరవధిక సమ్మెకు దిగారు దీంతో బడి శుభ్రం చేసేవారు లేక ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులే ప్రాంగణంతో పాటు తరగతి గదులను శుభ్రం చేస్తున్నారు. ఉన్నత అధికారులు ఇలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులతో పనులు చేయించకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# అఖిల భారత విద్యార్థి సమైక్య కార్యకర్తల సమావేశం

కామారెడ్డి, జులై 14(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఏఐఎస్ఎఫ్ కసిరెడ్డి మణికంఠ రెడ్డి మరియు రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో ప్రభుత్వాలు విద్యారంగాన్ని అంగట్లో సర్కుల మార్చారని ఆయన అన్నారు 9 సంవత్సరాల తెలంగాణలో తొమిది సంవత్సరాల బిజెపి పాలనలో విద్యారంగానికి ఎలాంటి మేలు చేసిన చరిత్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని ఆయన అన్నారు గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వాలు కేవలం విద్యారంగ బడ్జెట్ కు కేరళ తమిళనాడు చత్తీస్గడ్ బీహార్ లాంటి రాష్ట్రాలకు కేటాయించిన విద్యారంగ బడ్జెట్ 5 6% తెలంగాణ కేటాయించడం కార్పొరేట్ విద్యా సంస్థలకు మతస్వరపుతున్నట్లుగా కనపడుతుందని ఆయన అన్నారు అదేవిధంగా ఎన్నికల ముందు కేసీఆర్ ప్రభుత్వం ప్రైవేటు కార్పొరేషన్ తెలంగాణలో ఉండవని చెప్పి ఇప్పుడు చైతన్య మోడల్స్ వికాస్ టాలెంట్ టెస్ట్ లాంటి విద్యాసంస్థల్లో పరోక్షంగా వారి బంధువుల ఎమ్మెల్యేల అనుచరుల విద్యాసంస్థలు రాష్ట్రంలో కోట్లాది రూపాయలు డొనేషన్ల పేరుతో వ్యాపారం కొనసాగిస్తున్నారని విద్యను వ్యాపారంగా మార్చిన చరిత్ర నరేంద్ర మోడీ గాని కెసిఆర్ దాని ఆయన అన్నారు అదేవిధంగా గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 26062 పాఠశాలలో ఉండగా కేవలం ఒకటి పాయింట్ 1.67 పాఠ్య పుస్తకాల అవసరం ఉండగా కేవలం1.27 కోటి 27 మాత్రమే ముద్రించడం జరిగిందని ఇప్పటివరకు 3.750




ప్రభుత్వ పాఠశాలలో మూసి వేయడం జరిగిందన్న జరిగిందన్నారు అదేవిధంగా కేజీ పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని ఖాళీగా ఉన్నటువంటి టీచర్స్ పోస్టులను వార్డెన్ వర్కర్స్ ఇతర సిబ్బందిని వెంటనే లేని ప్రభుత్వ పాఠశాలలో నియమించాలని ఆయన అన్నారు అదేవిధంగా జీవో నెంబర్ 42 ఎంఎస్ పాటించాలని వారు డిమాండ్ చేశారు తెలంగాణ రాగానే ప్రైవేట్ విద్యా సంస్థలకు విముక్తి అని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మార్చారని నిరుపేదలకు విద్యార్థిని విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందని ఆయన అన్నారు ఇప్పటికైనా కామారెడ్డి జిల్లాలో ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తా ఉన్న డీఈవో, ఎంఈఓ లు నిద్రమత్తులో ఉన్నారని ఆయన అన్నారు అదేవిధంగా జిల్లాలో గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలు వాడుకోకటి ఉండడం ఇది బంగారు తెలంగాణ కాదని ఆయన అన్నారు ఇప్పటికైనా గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని క్రిమినల్ నమోదు చేయాలని ఆయన అన్నారు లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేశారు ఇంటర్మీడియట్లో మధ్యాహ్న భోజనం వెంటనే నిర్వహించాలని అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో పెరిగిన ధరలు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని కాస్మోటిక్ చార్జీలను పెంచాలని నిర్మాణ దశలో ఉన్న హాస్టలను నూతనంగా నిర్మించాలని ఈ సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రైవేటు స్కూల్లో పుస్తకాలు యూనిఫామ్ టైం బెల్ట్ బుక్స్ అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కామారెడ్డి డీఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ రుత్విక్ ఎల్ సంపత్ రేవంత్ ఆదర్శ కార్తిక్ సుధీర్ రితిన్ జశ్వంత్ రాఘవేంద్ర రాజు ఈ ముఖ్య కార్యకర్త సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మరియు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం పాల్గొన్నారు వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పట్టించుకోకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు సంక్షేమ హాస్టల్ పై గురుకులాలపై ప్రైవేటు విద్యాసంస్థలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని వారు కోరారు.



## వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

కామారెడ్డి జిల్లా:జులై 14(వాయిస్ టుడే ప్రతినిధి) ఎల్లారెడ్డి మండలంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలో ఆరో వార్డు గాంధీనగర్ కి చెందిన బిజెపి నాయకులు సంజీవులు,పెద్దింటి సాయిలు జంగం గంగారం,లింగమయ్య, నారాయణ మహిళలు యువకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై,ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వడ్డేపల్లి సుభాష్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై వారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా ఈరోజు బిజెపి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.



## గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

కామారెడ్డి జిల్లా:జులై14 (వాయిస్ టుడే ప్రతినిధి) మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నునావత్ గణేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు మాచారెడ్డి మండలంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెను మండల నాయకులు సమ్మెను సంఘీభావం తెలుపుతూ పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించారు. మండల అధ్యక్షులు గణేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి 19500 రూపాయలు బేసిక్ పేమెంట్ వేత్తనంగా చెల్లించాలి అదేవిధంగా స్వీపర్లు పంప్ ఆపరేటర్లు ఎలక్ట్రిషన్లు డ్రైవర్లు కారోబార్ బిల్ కలెక్టర్ లకు వేతనం అమలు చేయాలని పంచాయతీ కార్మికుల జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని ప్రమోషన్ ఇవ్వాలని ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం బీమా పథకం ద్వారా అందించాలని ప్రభుత్వ ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు పెండింగ్ బిల్లు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వంకు డిమాండ్ చేశారు.కార్మికుల శ్రమను దోచుకునేందుకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద మొత్తంలో రోడ్డు మీద ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పి రామచంద్రం యూత్ అధ్యక్షుడు చేలపురం రాజిరెడ్డి గ్రామ అధ్యక్షులు బన్సీలాల్ మజార్ రాజలింగం వర్కింగ్ ప్రెసిడెంట్ అస్రాఫ్ ఉపాధ్యక్షులు బట్టు దేవయ్య ,రవీందర్, వెంకటి ,బద్రి ,పూల రాజు, నారాయణ, అబ్దుల్ ,ఎల్లయ్య కృష్ణయ్య ,బాలయ్య, రమేష్, సతీష్ ,నరసయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆహ్వానించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కామారెడ్డి జిల్లా:జూలై 14( వాయిస్ టుడే ప్రతినిధి)బీ ప్రతి నెల చివరి రోజున జరిగే పౌర హక్కుల దినోత్సవం సమావేశం కు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆహ్వానించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.దళితవాడలో ప్రతినెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సమావేశం జరిగే విధంగా అధికారులు చూడాలని తెలిపారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి వెంకన్న, మానిటరింగ్ కమిటీ సభ్యులు మల్లయ్య, పుట్ట మల్లికార్జున్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉట్కూర్ మండలంలో పర్యటించునున్న ఎమ్మెల్యే



మక్తల్ జులై 14 (వాయిస్ టుడే): నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలంలో శుక్రవారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పర్యటిస్తున్నారని విఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మ రెడ్డి తెలిపారు మండలంలోని తిప్రస్పల్లి నాగిరెడ్డిపల్లి మల్లేపల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ లకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన సదస్సు!




మేడిపల్లి(వాయిస్ టుడే): ప్రమాదాలు జరిగినప్పుడు చేయవలసిన ప్రథమ చికిత్స గురించి మేడిపల్లి మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి డీఎస్పీ వంగ రవీందర్ రెడ్డి,జడ్పి వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరన్ రావు, కోరుట్ల CI ప్రవీణ్ కుమార్,ఎస్సై మంద చిరంజీవి, వైద్యులు అనిల్ కుమార్,ప్రవీణ్ చంద్ర,సర్పంచ్ క్యాతం వరలక్ష్మీ మహేందర్ రెడ్డి,ఎంపీటీసీ అంకం వినోద సాగర్,ఉప సర్పంచ్ గోస్కి మధు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించే పౌరులుగా యువత ఎదగాలి

## కన్నుల పండువగా జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం.. హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్



రాజన్న సిరిసిల్ల, జులై 14 (వాయిస్ టుడే): దేశం గర్వించే పౌరులుగా యువత ఎదగాలనీ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అన్నారు. శుక్రవారం కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ -నెహ్రు యువ కేంద్ర సంఘటన ఆదేశాల మేరకు జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోనీ జిల్లా రైతు వేదిక లో జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది.జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు. స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.300 మందికి పైగా హాజరైన యువత ను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.భారతదేశం స్వాతంత్రం పొంది 75 సంవత్సరాలు అయినా సందర్భంగా ఆజాదీక అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి యువ ఉత్సవ్ వేడుకలు చేసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పోటీలు కూడా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. క్రీడా స్ఫూర్తితో ఈ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలి అన్నారు. ప్రపంచంలోనే భారత దేశము భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం అని అన్నారు, ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశమని యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యపడుతుందని అన్నారు. నేటి యువకులు మంచి విద్యతోపాటు ఆరోగ్యానికి ఉపయోగపడే క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు సంగీతము యోగా లాంటి అంశాలలో కూడా పాల్గొనాలని అన్నారు.నేటి యువత క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడితే అనుకున్నది సాధించి వారి కుటుంబానికి దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తయారవుతారని అన్నారు. యువత తాము ఎంచుకున్న రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ తల్లిదండ్రులకు జిల్లాకు దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రపంచ వేదికలపై తమ సత్తా చాటు దేశం గర్వించే స్థాయికి యువత ఎదగాలన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ దేశానికి యువ శక్తే బలం అని యువత సక్రమ మార్గంలో నడుస్తూ రాష్ట్రం, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జిల్లా నెహ్రూ యువ కేంద్ర యువజన అధికారి ఏం వెంకట్ రాంబాబు జిల్లా యువజన ఉత్సవాల గురించి వివరించడం జరిగింది. అదే మాదిరిగా నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమాలను వివరించినారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి బసవపత్రి రవీందర్ వందన సమర్పణ చేసినారు.కార్యక్రమం చివరలో వివిధ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ అభ్యర్థులకు సర్టిఫికెట్స్ మెమొంటోస్ మరియు నగదు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం , జిల్లా క్రీడల అధికారి రాందాస్ , స్థానిక కౌన్సిలర్ నేషనల్ యూత్ అవార్డ్ గ్రహీత రవి ,15 మంది వివిధ పోటీలకు సంబంధించిన జడ్జీలు, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్ సి సి క్యాడేట్స్, ఎన్ వై కే వాలంటీర్స్, 300 మంది విద్యార్థినీ విద్యార్థులు యువతి యువకులు పాల్గొనడం జరిగింది.



## తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఇంటర్ నోడల్ అధికారికి వినతి పత్రం

కామారెడ్డి జిల్లా:జూలై 14 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు మరియు ఖాళీలను భర్తీ చేయాలని అలాగే గత సంవత్సరం ప్రకటించిన నిజాంసాగర్ బిబిపేట్ రాజంపేట మండల కేంద్రాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని అధికారికంగా ఈ ప్రభుత్వం ప్రకటించింది కానీ ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఏ ఒక్క మండల లో కూడా జూనియర్స్ కళాశాల ప్రారంభానికి నోచుకోలేదు ఈ సంవత్సరమైనా వీటిని ప్రారంభించాలని మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాల లేకపోవడం వలన విద్యార్థులు అనేక రక ఇబ్బందులు గురవుతున్నారు పై చదువులు మానేసి ప్రమాదం ఉన్నది ఎందుకనగా మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం కు సుమారు 45 నుంచి 50 కి.మీ అలాగే బిబిపేట్ మండల విషయంకొస్తే పదో తరగతి పూర్తయిన వారు ఇటు దోమకొండ కామారెడ్డి లేదా పక్క జిల్లా అయినా సిద్దిపేట్ దుబ్బాక పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఇంత దూరం అమ్మాయిని పంపించలేక చదువు మానిపించేందుకు తల్లిదండ్రులు చూస్తున్నారు ఇలాంటి సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే మండల కేంద్రంలో జూనియర్ కళాశాలు నెల కల్పవలెను అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని స్థానిక నోడల్ జిల్లా అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది పైన తెలిపిన సమస్యలు తొందరగా పరిష్కరించాలని లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున అందర కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్ ఉపాధ్యక్షులు పూల్ సింగ్ వివేక్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నెరవేరిన నాంపల్లి ఇస్లామ్ నగర్ వాసుల చిరకాల కోరిక!

**106 మందికి ఇండ్ల పట్టాల పంపిణీ**

**సంకేపల్లిలో మిగిలిన 45 ఇండ్లకు త్వరలో నష్ట పరిహారం!**

**ముంపు గ్రామాలకు 235 కోట్ల చెల్లింపు!: ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు**

వేములవాడ జులై 14 (వాయిస్ టుడే): నాంపల్లి ఇస్లామ్ నగర్ కు చెందిన 106 కుటుంబాలకు, సంకెపల్లి గ్రామానికి చెందిన 15 మంది కుటుంబాలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ రమేష్ మాట్లాడుతూ వేములవాడ పట్టణం నలు వైపులా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ముంపు గ్రామాల సమస్యలు కూడా ఒక సవాలుగా మారిందని సవాల్లను స్వీకరించి దీటుగా జవాబు చెప్పి ప్రజల వైపు ఉంటామన్నారు. అను నిత్యం ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి ఇక్కడి ప్రజా ప్రతినిధుల, అధికారుల సహాయం మరువలేనిదని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రధానమైన సాగునీరు, ముంపు గ్రామాల సమస్యలు, దేవస్థాన అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రతి పేదలకు న్యాయం చెయ్యడమే మా లక్ష్యం అని, రైల్వే లైన్ బాధితులకు కూడా నష్టపరిహారం విషయంలో నా సహకారం తప్పకుండా వుంటుందని అన్నారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికీ బీసీ బంధు, డబల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు అందజేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ బాబుకు ఇస్లాంనగర్ వాసులు పెద్ద ఎత్తున గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపిపి బూర వజ్రమ్మ, జెడ్.పి.టి.సి మ్యాకల రవి, వైస్ ఎంపిపి రామచంద్ర రావు, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, కౌన్సిలర్లు జడల లక్ష్మీ, యాచమనేని శ్రీనివాసరావు, ఇప్పపూల అజయ్, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హనుమాండ్లు, డైరెక్టర్ పీర్ మహమ్మద్, ఆర్.డి.ఓ పవన్ కుమార్, ఎం.ఆర్.ఓ రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

### కిమ్స్ ఫుడ్ సైన్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

కరీంనగర్ జూలై 14(వాయిస్ టుడే )జిల్లా కేంద్రంలోని కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల బీఎస్సీ, ఎంఎస్సీ, ఫుడ్ సైన్స్ విద్యార్థులు హైదరాబాద్ లోని గండూర్ ఇండియా ఫుడ్ కంపెనీని బుధవారం సందర్శించారు. ఈ సందర్శనలో 5స్టార్, వర్క్, క్యాండీ బార్, కేక్బైక్, చాక్లెట్ల తయారీని ప్రయోగ పూర్వకంగా నేర్చుకున్నారు. క్షేత్ర పర్యటన విజయవంతమైనందుకు కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మెన్ పేర్యాల సాకేత్ రామారావు విద్యార్థులను, అధ్యాపకుల బృందంని అభినందించారు. ఈ పర్యటనలో కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బి.అర్జున్ రావు, విభాగాధిపతి ఎన్.మహేష్, అధ్యాపకులు జి.ప్రణయ, డి.దీపిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ అందించిన వాయు పుత్రుడు షబ్బీర్ అలీ




కామారెడ్డి జిల్లా:జూలై 14 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని శ్రీ అంకాలపు జనార్ధన్ S/o. లింబయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని రష్ హాస్పిటల్లో అడ్మిట్ కాగా, డాక్టర్ల చికిత్స అనంతరం పేషెంట్ కు ఇంటి వద్ద ఆక్సిజన్ పెట్టుకోమనీ డాక్టర్ల సలహా మేరకు ఇంటికి తీసుకు వచ్చిన తర్వాత, షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా ఆక్సిజన్ అందజేస్తున్నారని తెలుసుకొని ఆయన తమ్ముడు శ్రవణ్ కుమార్ షబ్బీర్ అలీ కి ఫోన్ చేయగా, వెంటనే స్పందించి షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా ఆక్సిజన్ అందించడము జరిగినది. అనంతరం శ్రీ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ షబ్బీర్ అలీ మాకు ఆపదలో ఆక్సిజన్ అందించిన వాయు పుత్రుడు అని, మా కుటుంబాన్ని ఆదుకున్న దేవుడని, ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వారు ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నునావత్ గణేష్ నాయక్, పాల్వంచ మాజీ సర్పంచ్ శంకర్, మల్లేశం, నరసింహారెడ్డి, నీలం రెడ్డి, నాగరాజ్, శ్రవణ్ కుమార్, లక్కపతిని గంగాధర్, జనార్ధన్ భార్య తదితరులు పాల్గొన్నారు.

## సోన్ ఉన్నత విద్యార్థులకు షీ టీం వారిచే అవగాహన



నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూలై 14: సోన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీం సిబ్బంది పలు విషయాలపై అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న అరాచకాలు అన్యాయాల పట్ల ముఖ్యంగా బాలికలు తగు జాగరూకతతో వ్యవహరించాలని, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ మొదలగు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన మెసేజ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్లను అవసరానికి అనుగుణంగా మాత్రమే వినియోగించాలని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే షీ టీంను సంప్రదించాలని సిబ్బంది రమ మరియు లింగయ్య విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధుల ఇల్లు ముట్టడి చేస్తాం

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్



కరీంనగర్ జూలై 14(వాయిస్ టుడే )గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుంటే ప్రజా ప్రతినిధుల ఇల్లు ముట్టడి చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులు దళితులు కాబట్టే కక్షసాధింపు చర్యలకు ఉపక్రమించిందన్నారు. 9 రోజుల నుంచి సమ్మె శాంతియుతంగా జరుగుతుందని, గ్రామాల్లో పారిశుధ్యం పనులు పక్కన పడ్డాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం విజయవంతం చేయాలని రివ్యూ మీటింగులు జరుపుతున్నారని, కార్మికులు లేకుండా స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం ఎలా విజయవంతం అవుతుందన్నారు. దేశంలోనే ఎక్కువ గ్రామ పంచాయతీ అవార్డులు పొందిన తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు పెంచకపోవడం, పెండింగ్ జీతాలు బకాయిలు పడడం ప్రభుత్వ లోపభూయిష్ట విధానం అని తెలిపారు. గ్రామాలు పటిష్టంగా ఆరోగ్యవంతంగా ఉండాలంటే సమ్మె డిమాండ్లను పరిష్కారం చేయాలని, అప్పుడే గ్రామాలు సస్యశ్యామలమవుతాయని అన్నారు. పేరుకు పథకాలకు ముద్దు పేర్లు పెట్టి ఆచరణలో విఫలం కావడం మేడిపండు చందం లాగా ఉంటుందనే విషయం గ్రహించాలని గుర్తు చేశారు. ప్రభుత్వం మొండి విధానాన్ని పక్కన పెట్టి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎదెల్లి సంపత్, మండల అధ్యక్షులు కూర అంజి రెడ్డి, నాయకులు కంపల్లి శంకర్, వేల్పుల లక్ష్మీనారాయణ, లక్ష్మి, కనకవ్వ, కార్మికులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షురాలుగా గౌరవ్వ

### ప్రధాన కార్యదర్శిగా సులోచన





జగిత్యాల, జూలై 14(వాయిస్ టుడే) : తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల జగిత్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా సధస్సు జరుగగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి పరిష్కారానికి చేయాల్సిన మార్గాలపై చర్చించారు. మధ్యాహ్నం భోజన కార్మికుల జిల్లా నూతన అధ్యక్షురాలిగా ముత్యాల గౌరవ్వ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇందూరి సులోచన,ఉపాధ్యక్షులుగా వెలుమలపెల్లి వెంకటాచారి,సీపెల్లి పద్మ,కల్లూరి రాధ, కోశాధికారీగా చిలువేరి లక్ష్మి, సహాయ కార్యదర్శులుగా సబ్బ చంద్రయ్య,పైడిపెల్లి సరిత,భాగ్య లు ఎన్నికయ్యారని ప్రధాన కార్యదర్శి సులోచన తెలిపారు.

## ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడంపై సేవా ఫౌండేషన్ ఎస్సై కివినతి పత్రం



చేవెళ్ల..జూలై14(వాయిస్ టుడే)నిబంధనలకు విరుద్ధంగా లైసెన్సులు లేకుండా వాహనాలను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని,సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ , ఆర్ జయరామిరెడ్డి అన్నారు.. సామర్థ్యానికి మించి ఆటోలలో విద్యార్థులను తరలిస్తున్న విషయంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం శంకర్ పల్లి ఎస్సై సంతోష్ రెడ్డికి సేవా ఫౌండేషన్ తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వారి పిల్లలను పాఠశాలలకు పంపేందుకు బస్సుసదుపాయం లేక ఆటోలలో పంపిస్తున్నారు.. ఈ క్రమంలో ఆటోవాలాలూ విచ్చలవిడిగా పరిమితికి మించి ఆటోలలో, ఏడు మొదలుకొని 14, 15 మంది వరకు ఎక్కించి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా వినతిపత్రంలో కోరారు అలాగే లైసెన్సులు లేని మైనర్లు సైతం విచ్చలవిడిగా బైక్ లపై రాకపోకలు సాగిస్తున్నారని తరచు రోడ్లపై చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తే సమస్య తీవ్రత తగ్గుతుందని ఆయనకు తెలిపారు. ఆరు నెలల క్రితం విద్యార్థులను తరలిస్తున్న ఆటో బోల్తాపడడంతో ఒకరు మృతి చెందగా, 9 మంది విద్యార్థులకు గాయాలైన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పటికైనా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నియమ నిబంధనల ప్రకారం మండలంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తగిన చర్యలు తీసుకోవాలని సేవా ఫౌండేషన్ తరపున వినతిపత్రంలో పోలీసులను కోరారు.

## అడెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఏలేటి మహేశన్న



నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూలై 14: సారంగాపూర్ మండలంలోని అడెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక అవగాహన సదస్సు

కామారెడ్డి జిల్లా :జులై 14 (వాయిస్ టుడే): జిల్లా జడ్జి మరియు చైర్పర్సన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో అగ్నిమాపక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడారు జిల్లా న్యాయస్థానంలో పనిచేసే వారికి అగ్నిమాపక సదస్సు ద్వారా అందరికీ గుర్తు చేసే విధంగా చాలా బాగుందని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అందరికీ అర్థమయ్యే విధంగా చూపించడం జరిగిందని అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు, ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్ గౌడ్, నంద రమేష్, దామోదర్ రెడ్డి, అశోక్, న్యాయశాఖ ఉద్యోగుల అధ్యక్షులు భుజంగరావు, శ్రీదేవి, శ్రీధర్ ,వెంకటరెడ్డి చంద్రసేనారెడ్డి, న్యాయవాదులు శ్యామ్ రావు, జగన్నాథం, సిద్ది రాములు, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సయ్యద్ మహమ్మద్ అలీ, రవీందర్ రెడ్డి, బాలరాజు, సాయిలు, లక్ష్మణ్, జలంధర్, వెంకట్ శ్రావణ్ రమేష్ పాల్గొన్నారు.






## నిర్మల్ డిఎస్పీగా ఎ.గంగారెడ్డి

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే)జూలై 14: నిర్మల్ డిఎస్పీగా ఎ.గంగారెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎల్.జీవన్ రెడ్డి హుజురాబాద్ కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. ఈ రోజు క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ.చల్లా ప్రవీణ్ కుమార్ ఐపిఎస్., గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.

# విద్యార్థుల మధ్యన కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా జన్మదిన వేడుకలు

**విద్యార్థుల మధ్య బర్త్ డే కేక్ కట్ చేసి నోట్ బుక్స్, స్లేట్ పలకలు, బిస్కెట్ ప్యాకెట్ లు పంపిణీ**

మెదక్ తూప్రాన్, జులై, 14. (వాయిస్ టుడే) మెదక్ జిల్లా డైనమిక్ లీడర్, 16వ వార్డ్ కౌన్సిలర్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, గీతా విద్యా సంస్థల డైరెక్టర్ లయన్ అర్యవైశ్యా ఇంటర్నేషనల్ రాష్ట్ర నాయకులు కోడిప్యాక నారాయణ గుప్త (50వ) అర్ధ శత సంవత్సర జన్మదిన వేడుకలు శుక్రవారం ఉదయం తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ ప్రయిమరి స్కూల్ విద్యార్థుల కరతాల ధ్వనులు, హ్యాపీ బర్త్ డే నారాయణ సెట్జ్ , నారాయణ అన్న అంటూ కేరింతలు మధ్య బర్త్ డే కేక్ కట్ చేశారు. కోడిప్యాక నారాయణ గుప్త బర్త్ డే పురస్కరించుకుని విద్యార్థులకు నోట్ బుక్స్, స్లేట్ పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ జానకిరామ్ మాట్లాడుతూ తూప్రాన్ లయన్స్ క్లబ్, ఆర్య వైశ్య సంఘం తరపున లయన్ కోడిప్యాక నారాయణ గుప్త కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారాయణ సెట్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. కోటి కాంతుల చిరునవ్వులతో భగవంతుడు నీకు నిండు నూరేళ్ళు ఇవ్వాలని




మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పరిచయాలు చేసే జ్ఞాపకాలు ఎన్నో, జ్ఞాపకాలు మిగిలిచే గుర్తులుఎన్నో, ఈ చిన్ని జీవతంలో ఎన్ని పరిచయాలు ఉన్నా, కలకాలం ఉండే తియ్యనీ స్నేహం నీది, ఆలాంటీ నా ప్రియతమ నాయకుని ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ క్షణం నీ చిరు నవ్వుల స్నేహన్ని ఆశీస్తూ.... ఎప్పుడూ సంతోషంగా ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ... మీ భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా, మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ.. మరో సారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్యా సంఘం నాయకులు ఉప్పల నర్సింలు గుప్త, కోడిప్యాక లక్ష్మణ్ రావు గుప్త, ఉప్పల అశోక్ గుప్త, కమఠాల రాజేశ్వర్ గుప్త, జిల్లా యుత్ అధ్యక్షులు నీలం ప్రవీణ్ కుమార్ గుప్తా,సిద్దిరాములు కె.నారాయణ గుప్త, తూప్రాన్ పట్టణ ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు కోవూరు శ్రీనివాస్ గుప్త, పెద్దిగారి నగేష్ గుప్త, కోడిప్యాక నాగరాజు గుప్త, చంద నారాయణ గుప్త, బి.ఆర్.ఎస్ యూత్ లీడర్ బాబీ నాయుడు, గడ్డం ప్రశాంత్ కుమార్, సాయి యాదవ్, కిష్టాపూర్ రవీ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ వంగ భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ లయన్ పుట్ట వెంకటేష్, ఐ. వి.ఎఫ్ మెదక్ జిల్లా యూత్ అధ్యక్షుడులయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, ప్రజా ప్రతినిధులు అర్యవైశ్యా సంఘం నాయకులు పాల్గొన్నారు.



## దళిత బందులో మాలలకు సమ ప్రాధాన్యతను కల్పించాలి

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 14, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో పోచమ్మ చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్.రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్. పిలుపుమేరకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం దళిత బందులో మాలలకు సమ ప్రాధాన్యత కోరుతూ దళిత బందుకే దీక్ష నేడు మాల మహానాడు సమాజంలో కలిసి దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు వెన్నరాజు.హాజరయ్యారు తెలంగాణ రాష్ట్ర సాధనలో మాలలు మొదటి నుండి కూడా ఉద్యమంలో ఎంతో కీలకపాత్ర పోషించినారు. ధూంధాం, సాగరహారం, మెలియ మార్చ్, రైలో కో వంటి ఉద్యమ కార్యక్రమాలలో పాల్గొన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి నడిపించినారు. ప్రభుత్వ పథకాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ఎంతో బాధాకరం. ఇప్పటికైనా దళిత బందులో మాకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పిలుపుమేరకు దుబ్బాక ఎమ్మెల్యే మెదక్ ఎంపీ లకు వినతి పత్రంను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ పాకనాటి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు తలారి నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ రాజు, హస్కే నరసింహులు, మోత గ్రామ అధ్యక్షులు భాస్కర్ గుంటి రాములు పాకనాటి మీనయ్య . ఏగొండ . తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ రవీంద్రబారతిలో తెలంగాణ ప్రభుత్వం సహకారంతో కళా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నాట్యోత్సవం


ఈ కార్యక్రమం లో విగ్న నటరాజ శివ శంభో పురస్కారం 2023 జరిగింది. నాట్య గురువులకు ముత్యాల అభిషేకం జరిగింది.ఈ కార్ర్యమానికి విశిష్ట అతిథిగా ఎం.రమేష్ రెడ్డి, ఐ.పి.ఎస్, ప్రత్యేక అతిథులు శ్రీమతి & శ్రీ లక్ష్మీ రెడ్డి నూకల, వర్కింగ్ ప్రెసిడెంట్ – మెల్బోర్న్ తెలంగాణ ఫోరం ఆస్ట్రేలియా మరియు వెంకటేశ్వర్ రెడ్డి నూకల గారు మల్టీ కల్చరల్ కమ్యూనిటీ లీడర్ ఆస్ట్రేలియా, నాట్యాచార్య, సంతోష్ గుప్త శ్రీ ఇషా స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ తదితరులు పాల్గొన్నారు.ద

## రామంతాపూర్ డివిజన్,కేసీఆర్ నగర్ కాలనీవాసుల సమస్యలపై స్పందించిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్



ఉప్పల్,జూన్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ డివిజన్, కేసీఆర్ నగర్ కాలనీవాసుల ఆహ్వానం మేరకు కాలనీని సందర్శించి, కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి, త్వరలోనే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ హామీ ఇచ్చారు. అలాగె రాజ్యాంగ నిర్మాత డా”బి అర్ అంబేత్కర్ గారి విగ్రహానికి పూలమాల వేశారు మరియు కెసీఅర్ నగర్ లో నిర్మాణం లో ఉన్న వెంకటేశ్వర స్వామి టెంపుల్ పనులను పరిశీలించి కొబ్బరికాయ కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియొజకవర్గ బిఅర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు, హనుమంత్ రెడ్డి, కాలనీ వాసులు– స్వామి,గొలుసుల స్వామి, నాగరాజు,రాంచందర్,చందర్,రాయుడు,యాదగిరి,బాలరాజు,క్రిష్ణయ్య,నగేష్ బిఅర్ఎస్ నాయకులు ఇంద్రసేన రెడ్డి,మధుసూధన్ రెడ్డి,కొప్పు నర్సింగ్ రావు,శంకర్ అన్న,శ్రీకాంత్ గౌడ్, వెంపటి శ్రీను,ఆలే రమేష్ ,ప్రశాంత్ గౌడ్, మనీష్, మధు,రఘు, మహేందర్,సాగర్,రవి,నందు,మల్లేష్,విశాల్,నధిమ్ తదితరులు పాల్గోన్నారు.

## బోనాలకు ముస్తాబవుతున్న పీర్జాదిగూడ



పిర్జాదిగూడ, జులై 14( వాయిస్ టుడే ) : పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపురం 5వ డివిజన్ లోని అమ్మవారి ఆలయాలు,జులై 16న అంగరంగ వైభవంగా బోనాల జాతర కు ఏర్పాట్లు తెలంగాణలో అమ్మవారిని పూజించే ఉత్సవం బోనాల పండుగ. సంస్కృతీ సంప్రదాయాలు కలబోసిన గ్రామదేవతల పండుగిది.రాష్ట్ర పండుగ బోనాల జాతరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపురం ముస్తాబవుతోంది.ఈ నెల 16న ఆదివారం బోనాల వేడుకలు జరుపుకొనుటకు 5వ డివిజన్ పరిధిలోని అన్ని అమ్మవారి దేవాలయాలకు రంగులు వేయడం విద్యుద్దీపాలంకరణ,,మంచి నీరు, పరిశుభ్రత, పోలీస్ బందోబస్త్ తో పాటు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేవిధంగా స్థానిక కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ దగ్గరుండి పనులను పర్యవేక్షించి దిశా నిర్దేశం చేయడమైనది.మతసామరస్యానికి..తెలంగాణ జన జీవన సాంస్కృతిక వైభవానికి ప్రతీకలైన బోనాల పండుగను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలందరూ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కోరుచున్నాము అని కార్పొరేటర్ బోడిగే స్వాతి కృష్ణ గౌడ్ తెలిపారు.

## శ్రీ గంగాభవాని ఆలయంలో జరిగిన అమ్మవారి కళ్యాణ మహొత్సవంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్



ఉప్పల్ జూన్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): – రామంతపూర్ డివిజన్,ఇంద్రానగర్ చిన్న చెరువు పక్కన ఉన్న శ్రీ గంగాభవాని ఆలయంలో జరిగిన అమ్మవారి కళ్యాణ మహొత్సవంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంథం నాగేశ్వరరావు మేకల హనుమంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ఇంద్రసేన రెడ్డి, మధుసూధన్ రెడ్డి, కొప్పు నర్సింగ్ రావు,శంకర్ అన్న,శ్రీకాంత్ గౌడ్, వెంపటి శ్రీను,ఆలే రమేష్ ,ప్రశాంత్ గౌడ్, మనీష్, మధు,రఘు, మహేందర్,సాగర్,రవి,నందు,మల్లేష్,విశాల్,నధిమ్ తదితరులు పాల్గోన్నారు.

## ఆల్ఫోర్స్ బంగారు బోనం ఉత్సవం



కరీంనగర్ జూలై 14(వాయిస్ టుడే )కరీంనగర్ లోని స్థానిక భగత్ నగర్ లో గల ఆల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో ఆల్ఫోర్స్ బంగారు బోనం ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, శ్రీదుర్గా మాత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం అనగానే అందరికి గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని అన్నారు. మన రాష్ట్రంలో బోనాలకు ప్రత్యేకత ఉందని, మతాలకతీతంగా అట్టహాసంగా నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా మత సామరస్యాన్ని పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చాలా ఆకర్షించింపజేశాయి. సుమారు 120 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తకణాలు అందజేత




కరీంనగర్ జూలై 14(వాయిస్ టుడే )కరీంనగర్ పట్టణంలోని మెడ్ కవర్ హాస్పిటల్ లో మంచిర్యాల చంద్రవల్లికి చెందిన సత్యవతి అనే పేషెంట్ కి ఓ ప్లస్ రక్త కణాలు పడిపోయి తక్కువ ఉందని తెలియగానే గాలిపెల్లి కుమార్ ను సంప్రదించగా ఓ పాజిటీవ్ కి చెందిన రమ్య ద్వారా క్షణాల్లోనే ఓ ప్లస్ రక్త కణాలు అందించి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ..యువకులు రక్తదానం చేయడానికి ఉత్సాహంగా ముందుకు రావాలని అన్నారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు.



## బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామస్థులకు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,జూలై 14 (వాయిస్ టుడే ప్రతినిధి):– నృసింహ సాగర్( బస్వాపూర్) రిజర్వాయర్ ముంపు గ్రామం అయిన బి.ఎన్ తిమ్మాపూర్ గ్రామస్థులకు పునరావాసం క్రింద భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో హుస్నాబాద్ వద్ద కేటాయించిన స్థలాలకు శుక్రవారం1053 మంది ముంపు బాధితులకు భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది రైతుల భూమి సాగు కోసం తమ భూములను తమ గ్రామాన్ని త్యాగం చేసిన బి.ఎన్ తిమ్మాపూర్ గ్రామస్థులకు మనందరం అండగా నిలవాల్సిన అవసరం ఉందని వారి త్యాగం వల్లనే రిజర్వాయర్ నిర్మాణం సాధ్యమవుతుందని తెలియజేశారు. గ్రామంలో నివసిస్తున్న 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులందరికి ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశామని అన్నారు. మొత్తం 93 ఎకరాల భూమి లో మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్ల స్థలాలకు కేటాయించామని అన్నారు. బి.ఎన్ తిమ్మాపూర్ ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా వారి పెద్దకొడుకు లా నిరంతరం వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల స్థలాలను కేటాయించినందులకు గ్రామస్థులందరూ ఎమ్మెల్యే పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,భువనగిరి ఎంపీపీ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ అమరేందర్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొలుపుల అమరేందర్, జడ్పిటిసి బీరు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కొసమెరుపు:–** బస్వాపురం రిజర్వాయర్లో ఇండ్లు,భూములు కోల్పోయిన వారికి 14వ వార్డు హుస్నాబాద్ లో పునరావాసం కింద బస్వాపురం తిమ్మాపురం గ్రామస్తులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సమావేశంలో ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత 14 వ వార్డు కౌన్సిలర్ గుండె గళ్ళ అంజమ్మ ఎల్లయ్యను వేదికపై ఆహ్వానించకపోవడం బాధాకరమని పలువురు నాయకులు, ప్రజల విమర్శలు వినిపిస్తున్నాయి.

# ఓటరు ముసాయిదా జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

భువనగిరి, జూలై 14 (వాయిస్ టుడే ప్రతినిధి):– జిల్లాలో ఓటరు ముసాయిదా జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రెండవ విడత ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసే ముందు వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని,ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6 కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధృవీకరణను పూర్తి చేయాలని తెలిపారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ, డబుల్ ఎంట్రీ తొలగించాలని అన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 క్రింద వచ్చిన దరఖాస్తులను జూలై 27 నాటికి పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం




నిర్దేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌలిక వసతులు ఉండాలని,పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల ఏర్పాటు, లైటింగ్,త్రాగునీరు,అవసరమైన ఫర్నీచర్,పురుషులకు,స్త్రీలకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం డిస్ట్రిక్ట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, వారికి శిక్షణ తదితర అంశాలతో సంపూర్ణ సమాచారంతో ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈవిఎం, వివిప్యాట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వీప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని, స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని అన్నారు. ఈవిఎం, వివిప్యాట్ యంత్రాలు ఉండే స్ట్రాంగ్ రూములకు మంచి భద్రత కల్పించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి వివరిస్తూ... జిల్లాలో ప్రత్యేక ఓటరు సవరణ 2023 కార్యక్రమంలో ఫారం 6,7,8 సంబంధించి 20,449 దరఖాస్తులు రావడం జరిగిందని, వీటిలో 14,863 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని, 810 తిరస్కరించడం జరిగిందని, 4776 దరఖాస్తులు పెండింగలో వున్నాయని తెలిపారు.వీడియో కాన్ఫరెన్సో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ డివిజన్ అధికారులు భూపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఇ.డి. ఎస్సీ కార్పోరేషన్ శ్యాంసుందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహాశీలుదార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆసుపత్రికి సహకారం



కరీంనగర్, జూలై 14 (వాయిస్ టుడే): గంగుల కమలాకర్ మంత్రిని లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాదేకర్ నేత్ర వైద్య శాల ను కొత్త పరికరాలతో ఆధునికరిచడా నికి సహాయం చేయవలసిందిగా అభ్యర్ధన చేశారు. అట్టి మనవిని విని వారు సా నుకూలంగా స్పందించారు. కంటి ఆసుపత్రిని పలు రకాల క్రొత్త పరికరాలను సమీకరించుకొని ప్రజలకు మరిన్ని విలువైన సేవలను అందించడానికి ప్రయత్నలు చేస్తున మ్మని చైర్మన్ కొండ వేణు మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, ప్రకాష్ హెూల్ల, బొమ్మ పవన్, కోల అన్నా రెడ్డి పాల్గొన్నారు.

## బోనాల సందర్భంగా తక్షణ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి



ఉప్పల్ ,జూలై 14 (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి దేవాలయల దగ్గర భక్తులు ఇబ్బంది పడకుండా గుంతలు ఉన్నచోట సీసీ, బీటీ పనులను పర్యవేక్షిస్తున్న రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీ వాణి వెంకటరావు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్వేత, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలు, గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఆరోగ్యంగా ఉండాలి

**భువనగిరి యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి**

భువనగిరి, జూలై 14 (వాయిస్ టుడే ప్రతినిధి):- బాలింతలు,గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, బలవర్ధకమైన ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి అన్నారు. శుక్రవారం నాడు బండసోమారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన శుక్రవారం సభలో ఆమె పాల్గొని బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు,గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కోసమే శుక్రవారం సభలు నిర్వహిస్తున్నామని, తల్లి బిడ్డల సంక్షేమానికి తీసుకోవాల్సిన అన్ని రకాల జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని,బాలింతలు గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలని,బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, ఆకు కూరలు,పప్పు దినుసులు, పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని, మీరు మంచిగా, ఆరోగ్యంగా ఉంటేనే మీ కుటుంబం కూడా క్షేమంగా ఉంటుందని అన్నారు. సాధారణ ప్రసవాల వలన పూర్తి ఆరోగ్యంతో ఉండవచ్చునని, తద్వారా తాను ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పిల్లలను మంచిగా సంరక్షించుకోవచ్చునని, సాధారణ డెలివరీలకు ప్రయత్నం చేయాలని,తద్వారా పుట్టిన శిశువుకు ముర్రుపాలు ఇచ్చేందుకు వీలు కలుగుతుందని, మంచి ఆరోగ్య వ్యవస్థ ఏర్పడుతుందని, అలాగే తల్లులు కూడా త్వరలోనే పనులు చేసుకోవచ్చని అన్నారు. మంచి ఆహారపు అలవాట్లను




తెలుసుకొని పాటించాలని, వ్యాయామాలు,నడక పాటించాలని, గర్భిణీ మొదలుకొని బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు ఐరన్, కాల్షియం టాబ్లెట్లు వేసుకోవడం వలన బిడ్డకు రక్తహీనత రాకుండా కాపాడబడుతుందని, ఆల్బెండజోళ్ళు మాత్రలు వాడడం వలన నులిపురుగుల నివారణ జరిగి పోషకాహార లోపం నివారించబడుతుందని అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేయబడిన ఆరోగ్య మహిళా కేంద్రాలలో మహిళలందరూ ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం,కెసిఆర్ కిట్లను వినియోగించుకోవాలని తెలిపారు. మన ఆరోగ్యానికి ఆహారంతో పాటు పరిసరాల శుభ్రత, చేతుల శుభ్రత ముఖ్యమైనవని, ఏఎన్సీ రిజిస్ట్రేషన్ వలన ప్రతి గర్భిణీ తన గర్భవతి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. మగ బిడ్డ అయినా ఆడ బిడ్డ అయినా ఒకటే అని, ఇద్దరు బిడ్డలు చాలని, పిల్లల అభివృద్ధి ఎంతో ముఖ్యమైనదని తెలియజేస్తూ పిల్లల చేతికి మొబైల్ ఫోన్లు ఇవ్వవద్దని, అలాగే బిడ్డకు ఇష్టమైన ఆహారమని చెప్పి చిరుతిళ్లు తినిపించకూడదని, అవి అనారోగ్యానికి దారితీస్తాయని, ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలు ఇవ్వడం ద్వారా వారు ఆరోగ్యంగా ఉంటారని, ఆహారంలో అధిక మోతాదులో ఆకుకూరలు పండ్లు కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేయబడిన ఆరోగ్య మహిళా కేంద్రాలలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. శుక్రవారం సభలో గ్రామ సర్పంచ్ పద్మ,వార్డ్ సభ్యులు,సిడిపిఓ స్వరాజ్యం, సూపర్వైజర్లు వైదేహి, ఊర్మిళ,అంగన్వాడీ టీచర్, బాలింతలు,తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## దుబ్బాక బిఆర్ఎస్ మామిడి మోహన్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

**తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలో పురస్కారాలు**

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 14, సిద్దిపేట జిల్లా చేగుంట మండల ప్రజాహితమే మా అభిమత%శీ% ప్రజా మేల్కొల్పే మా సంకల్పం అన్న నినాదాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు చేగుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దుబ్బాక బి.ఆర్.ఎస పార్టీ సీనియర్ నాయకులు మరియు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేయడం జరిగింది అనంతరం వారి తల్లిదండ్రులను సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసం నరసింహారెడ్డి ఆంజనేయులు రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్స్ మురళి సుదర్శన్ ఎల్లమ్మన యువజన నాయకులు చింటూ, రాజు, విజయ్, ప్రవీణ్ ,సాయికుమార్, సందీప్ పాల్గొన్నారు.

## మనోహరబాద్‌లో గ్రామసభ



మనోహరాబాద్, జూలై 14. వాయిస్ టుడే న్యూస్ :- మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర కెసిఆర్ సేవాదళం ప్రధాన కార్యదర్శి మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో ఉపాధి హామీ సామజిక గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు రాంరెడ్డి, హుమెర, లయిక్, జయమ్మ, బిక్షపతి, పాక్స్ డైరెక్టర్ జావేద్ పాష, నర్సాపూర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ తాడేపు రేణుక మహేందర్, ఏపీఓ. ఆదినారాయణ, ఎస్ఆర్పి. ప్రదీప్ కుమార్, ఈసీ. లక్ష్మి, నారాయణ, డిఆర్పి. రవీందర్, పి హెచ్ సి. డాక్టర్ స్వప్న, బిఅర్ఏస్ నాయకులు కిష్టరెడ్డి, సత్తి రెడ్డి, మహిపాల్ రెడ్డి, రవెల్లి కృష్ణ, రమేష్, శంకర్, నవీన్, సాయిబాబా, ఆనంద్ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రెడ్డి, నితిన్ రెడ్డి, సాయికృష్ణ రెడ్డి, కృష్ణకాంత్ రెడ్డి, పీయస్ రూప గౌడ్, పీల్డ్ అస్టెంట్ కృష్ణ, ఆశ వర్కర్లు, అంగన్వాడీ మహిళలు, గ్రామ ప్రజలు, యువకులు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ జన గణన చేపట్టాలి

మంచిర్యాల జులై 14 (వాయిస్ టుడే) కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణన లో బీసీగణన కూడా చేపట్టాలని బిసి సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ జనగణన చేపట్టాలని అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన గణన పట్టికలో 34 కాలమ్స్ ఉన్నాయని కుల గణన చేస్తే అదనంగా ఇంకొక కాలం మాత్రమే చేరుతుందన్నారు. చట్టసభల లో బీసీలకు 50 శాతం కల్పించాలని దేశవ్యాప్తంగా చర్చ ప్రారంభమైందన్నారు. కుల గణన చేస్తే బీసీలకు రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని పాలకులు భావిస్తున్నారన్నారు. 60 శాతం జనాభా కలిగిన బీసీలకు రిజర్వేషన్ కేటాయింపులో అన్యాయం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. దేశంలోని 27 రాజకీయ పార్టీలు బీసీ గణనకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందన్నారు. తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం చేసే అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ గణన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోకో కన్వీనర్ సంగం లక్ష్మణ్, నాయకులు గజలి వెంకటయ్య, కొత్తపల్లి రమేష్, కంచర్ల కొమరయ్య తాడూరి శంకర్, రామస్వామి సంగేపు ఎల్లన్న ,బోడంకి మహేష్, రాస మల కుమార్, చంద్రమౌళి ఇన్నారం కిరణ్, జంబోజి శ్రీనివాస్, ఆరే వెంకటస్వామి, కీర్తి బిక్షపతి, నగునూరి లక్ష్మణ్ మణుగూరు వెంకటేష్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్వపల్లి కొత్తూరులో ఆయుర్వేద వైద్య శిబిరం



అశ్వాపురం, జులై 14.(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు గ్రామపంచాయతీ కుర్వపల్లి కొత్తూరు గ్రామంలో శుక్రవారం ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆశ్వాపురం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ జి అరుణ, డాక్టర్ ఎం పావని రోగులను పరీక్షించి ఆయుర్వేద మందులను అందజేశారు. ఈ శిబిరంకు వచ్చిన రోగులకు ఆయుష్ ఆరోగ్య కరదీపికలు అందిచి ఆయుర్వేద జీవన శైలి, ఔషధాల విశిష్టత, వాతావరణ మార్పుల ద్వారా శారీరకంగా వచ్చేటువంటి వ్యాధులు , గృహ వైద్య చిట్కాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఆయుష్ పారా మెడికల్ స్టాఫ్ జి రాధిక, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

కామారెడ్డి జిల్లా: జులై 14 (వాయిస్ టుడే ప్రతినిధి) హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై సమీక్షా సమావేశం 2023 - అవగాహన, ఈ.వి.ఎం.లు, వి.వి. ప్యాట్ ల ఉపయోగం కోసం డిజిటల్ ఔట్రీచ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, ఆర్డీవోలు శ్రీనివాస్ రెడ్డి, శీను, రాజా గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడారు రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు, మనకు వచ్చిన ప్రతి దరఖాస్తు స్క్రూటినీ పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6 కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధృవీకరణను పూర్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల వివరాలు తొలగించిన నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని, ఫోటో సిమిలర్ ఎంట్రీ, డబుల్ ఎంట్రీ తొలగించాలని అన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 క్రింద వచ్చిన దరఖాస్తులను జూలై 27 నాటికి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్దేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌలిక వసతులు ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల



ఏర్పాటు, లైటింగ్, త్రాగునీరు, అవసరమైన ఫర్నీచర్, పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రతి జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించిన జిల్లా ఎన్నికల ప్రణాళికను సమర్పించాలని సూచించారు. జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, వారికి శిక్షణ తదితర అంశాలతో సంపూర్ణ సమాచారంతో ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈవిఎం, వివిప్యాట్ వినియోగం పై విస్తృతఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశం నుంచి జూలై 28 నుంచి స్విప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని, స్విప్ కార్యక్రమాల నిర్వహణపై రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని అన్నారు.

ఎఫ్.ఎల్.సి పూర్తయిందని, సరిగ్గా పని చేస్తున్న , ఈవిఎం, వివిప్యాట్ యంత్రాల వివరాలు రాజకీయ పార్టీలకు ఇవ్వాలని, ఈవిఎం, వివిప్యాట్ యంత్రాలు ఉండే స్ట్రాంగ్ రూంకు పటిష్టమైన భద్రత కల్పించాలని, ఫైర్ ప్రమాదం నియంత్రణ కోసం ఫైర్ అలారంలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.

వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో మాట్లాడారు, నియోజకవర్గ వారీగా వాహనాలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామం, ఆవాసాల వారీగా పర్యటించి ఈవిఎం, వివిప్యాట్ యంత్రాల వినియోగం పై అవగాహన కల్పించాలని, సెప్టెంబర్ నాటికి జిల్లా వ్యాప్తంగా ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. ఈవిఎం, వివిప్యాట్ల పై ప్రజలకు అవగాహన కల్పించే ట్రైయినర్లకు మంగళవారం జూలై 18న జిల్లాలో శిక్షణ అందించాలని, జూలై 20 నుంచి అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. సెప్టెంబర్ చివరి వరకు జిల్లాలో 3 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పూర్తి స్థాయి అవగాహన కల్పించేలా షెడ్యూల్ రూపొందించు కోవాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా పురుషులు, మహిళల ఓటర్ల వివరాలు వయస్సు వారీగా, జనాభా నిష్పత్తి వివరాలు, లింగ నిష్పత్తి నివేదికలు తయారు చేయాలని అన్నారు. ప్రతి మండలం వారీగా సమాచారం సేకరించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



## ఉప ఎన్నిక హామీ నిలబెట్టుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

దుబ్బాక( వాయిస్ టుడే) న్యూస్ జూలై 14, సిద్దిపేట జిల్లా తొగుట మండల మల్లన్న సాగర్ నిర్వాసితులతో కలిసి ఉదయం నుండి తొగుట ఎమ్మార్వో కార్యాలయంలో బయట ఇచ్చిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సాయంత్రం ఐదు గంటలకు తొగుట ఎమ్మార్వో కార్యాలయాన్నికి చేరుకున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి. ఉప ఎన్నిక హామీ నిలబెట్టుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఇచ్చిన మాట ప్రకారం కోర్టు ద్వారా ప్రభుత్వంతో కొట్లాడి నిర్వాసితులకు అదనపు నష్టపరిహారం పంపిణీ ప్రక్రియ ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే గన్‌పూర్ బండారుపల్లి ఎల్లారెడ్డిపేట గ్రామాల నిర్వాసితులకు నష్టపరిహారం చెక్కుల అందజేత ప్రశ్నించే గొంతుక సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు. తొగుట మండలం ఘన్పూర్ ,బండారుపల్లి, ఎల్లారెడ్డిపేట, గ్రామాల మల్లన్న సాగర్ అదనపు టిఎంసి భూ నిర్వాసితులకు దుబ్బాక ఎమ్మెల్యే మాధవినేని రఘునందన్ రావు అండగా నిలిచారు కొన్ని రోజుల క్రితం తాము మల్లన్న సాగర్ కాలువలో పూర్తిగా నష్టపోయమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గారిని తొగుట మండలంలోని ఘన్పూర్ బండారుపల్లి ఎల్లారెడ్డిపేట నిర్వాసితులు తమకు న్యాయం చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గారిని ఆశ్రయించారు, స్పందించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గారు వారి పక్షాన నిలబడి కోర్టు ద్వారా ప్రభుత్వంతో కొట్లాడి వారికి కోర్టు తీర్పు ద్వారా నష్టపరిహారం అందేలా కృషి చేశారు ఈరోజు ఉదయం 11 గంటలకు భూ నిర్వాసితులు అందరికీ చెక్కులు ఇస్తామని ఎమ్మార్వో కార్యాలయంలో రావలసినదిగా సమాచారం అందించారు. తద్వారా తోగుట ఎమ్మార్వో కార్యాలయం చేరుకున్న నిర్వాసితులను కారణం లేకుండా అన్యాయంగా ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది వారిని పంపించేశారు. విషయం తెలుసుకున్న దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు వెంటనే తోట ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకున్నారు ఉదయం 11 గంటల నుండి నిర్వదికంగా సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వాసితులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయంలోనే కూర్చుంటే జిల్లా యంత్రాంగం దిగొచ్చింది తోట ఎమ్మార్వో కార్యాలయానికి హుటాహుటిన చేరుకున్న అదన కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు ఎమ్మార్వో కార్యాలయం వద్ద నెలకొన్న పరిస్థితులపై దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గారిని ఆరా తీశారు నిర్వాసితులకు చెక్కులు ఇవ్వాల్సిందేనని మల్లన సాగర్ నిర్వాసితులకు చెక్కులు ఇచ్చేంతవరకు తమ నిరసన కార్యక్రమాన్ని విరమించబోమని తెలపడంతో నష్టపరిహారం చెక్కుల పంపిణీ ప్రక్రియను వెంటనే ప్రారంభించారు. ఈ సందర్భంగా నష్టపరిహారం చెక్కులను అందుకున్న నిర్వాసితులు దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారికి వారి పక్షాన నిలబడి చెక్కులు ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## దుబ్బాక నియోజకవర్గం యువతి యువకులకు ఉచిత లైసెన్స్



దుబ్బాక( వాయిస్ టుడే) న్యూస్ జూలై 14, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ యువతీ యువకులకు ఉచితంగా లైసెన్స్ ఇప్పిస్తున్న మన ఎంపీ మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని ప్రతి మండలంలో ,దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, చేగుంట, దాల్తాబాద్, రాయపోల్, లలో తాత్కాలిక కార్యాలయలు ఏర్పాటు చేయాలని ఈరోజు సిద్దిపేట డి.టి.ఓ దుర్గాప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుబ్బాక నియోజకవర్గం టిఆర్ఎస్ కార్యకర్తలు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపూర్ శేఖర్ గౌడ్ మరియు మీరుదొడ్డి ఏఎంసి చైర్మన్ వలల సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో తప్ప బి ఆర్ ఎస్వి నాయకులు రఘువరన్ గౌడ్, జగన్ గౌడ్, మర్కంటి నవీన్,

## బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**మంత్రి కేటిఆర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన బోడుప్పల్ పాలకవర్గం**



బోడుప్పల్, జులై 14 ( వాయిస్ టుడే ): బోడుప్పల్ నగర పాలక సంస్థ అభివృద్ధి కొరకు 100 కోట్ల నిధులు మంజూరు కొరకు మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో డిప్యుటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్ ,(బి ఆర్ ఎస్ ) సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కార్పొరేటర్లు , కో అప్షన్ సభ్యులు ,బి ఆర్ ఎస్ పార్టీ (బి ఎం సి) అధ్యక్షులు శ్రీ మంద సంజీవరెడ్డి, కలిసి కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి సహకారంతో సెక్రటరియట్ యందు పురపాలక శాఖామాత్యులు (కే టి ఆర్ ) ని మర్యాదపూర్వకంగా కలిసి బోడుప్పల్ కార్పొరేషన్ కి నిధులు విడుదల చేయాలనీ వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ నిధులతో ప్రధాన రహదారులు మొత్తం పునః నిర్మిస్తామని, చెరువుల సుందరీకరణ పూర్తి చేస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు పూర్తి చేస్తామని అవసరమైన చోట సి సి రోడ్లు పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కే టి ఆర్ కి విన్నవించడం జరిగిందని మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజురు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## తొగుట మండలం చందాపూర్ వద్ద లారీ బోల్తా

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 14, సిద్దిపేట జిల్లా తొగుట మండలం చందాపూర్ వద్ద లారీ బోల్తా పడి%శీ%ది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం కరీంనగర్ నుండి గజ్వేల్ మీదుగా హైదరాబాద్ వెళ్లాల్సిన గ్రానైట్ లారీ టోల్గేట్ తప్పించుకోవడానికి వెళుతున్న క్రమంలో చందాపూర్ వద్ద బోల్తా కొట్టి పంట పొలాల్లో చేరింది లారీలో ఉన్న డ్రైవర్ సురక్షితం గా బయటపడడంతో ఎవ్వరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



హరిబౌలి చారిత్రిక శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ దేవస్థానం ఈ.ఓ అన్నపూర్ణ కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఓడి బియ్యం సమర్పించారు. అర్.డి.ఓ చంద్రకళ కూడా అమ్మవారిని దర్శించుకున్నరు.